# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 28-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 295 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## పుష్ప-2 సెన్సార్ కూడా పూర్తయింది

తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం పుష్ప మేనియా నెలకొంది. అల్లు అర్జున్–సుకుమార్ కాంబోలో రూపుదిద్దుకున్న పుష్ప–2: ది రూల్ చిత్రం డిసెంబరు 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. ఈ మూవీకి సెన్సార్ బోర్డు %ఖ/ూ% సర్టిఫికెట్ జారీ చేసింది. పుష్ప–2 రన్ టైమ్ 3 గంటల 18 నిమిషాలు అని తెలుస్తోంది.

## విమానంలో ఇద్దరు మందుబాబుల రచ్చ...

సుప్రీంకోర్టు జడ్జిలు జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ సూర్యకాంత్ లకు ఇటీవల ఓ విమాన ప్రయాణంలో ఊహించని అనుభవం ఎదురైంది. ఓ జడ్జి కుమారుడి పెళ్లికి హాజరైన కోయంబత్తూరు నుంచి ఢిల్లీ తిరిగి వచ్చేందుకు వారు విమానం ఎక్కారు. అయితే, అదే విమానంలో ఇద్దరు మందుబాబులు కూడా ఉండడం ఆ న్యాయమూర్తులను తీవ్ర అసౌకర్యానికి గురిచేసింది.

### నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు బీఆర్ఎస్

# గురుకుల బాట

## గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది: కేటీఆర్

- గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, కాలేజీలను పరిశీలించనున్న బీఆర్ఎస్
- సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా
- ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నట్లు వెల్లడి



హైదరాబాద్,నవంబర్27,(నిజం చెపుతాం) నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు.గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేడన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు.విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.



# ప్రధాని మోదీని కలిసిన....

## తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

### మోదీని కలిసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్

- మోదీతో కాసేపు ముచ్చటించిన ప్రజాప్రతినిధులు
- రాజాసింగ్ భుజం తట్టిన ప్రధాని మోదీ

న్యూఢీల్లీ,నవంబర్27,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్రమోదీని తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిశారు. వారితో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా ఉన్నారు. వారు ప్రధాని మోదీకి శాలువా కప్పి సత్కరించారు. ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రధాని ఆప్యాయంగా పలకరించారు. వారితో వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రధానిని కలిసిన వారిలో ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు రాజాసింగ్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు. మోదీ ఈ సందర్భంగా రాజాసింగ్‌ను తన దగ్గరకు పిలిచి భుజం తట్టారు.

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు....

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్,నవంబర్27,(నిజం చెపుతాం) తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

## కేటీఆర్ నిర్మల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..

### మంత్రి సీతక్క



నిర్మల,నవంబర్27,(నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ ఇథనాల్ పరిశ్రమకు బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని, ఇప్పుడు అబద్ధాలు చెబుతున్న కేటీఆర్ నిర్మల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. అబద్ధాల పునాదుల మీద తిరిగి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ భావిస్తోందని విమర్శించారు.ఆమె మాట్లాడుతూ... ఇథనాల్ పరిశ్రమ బీఆర్ఎస్ ముఖ్య నేత కుటుంబానికి చెందినదేనని ఆరోపించారు.

## ప్రధానితో సమావేశంపై పవన్ కల్యాణ్ స్పందన....

### ప్రధాని ఎంతో విలువైన సమయాన్ని కేటాయించారన్న పవన్



న్యూఢీల్లీ,నవంబర్27,(నిజం చెపుతాం) ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీలో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడిపారు. ప్రధాని నరేంద్ర మోదీని కూడా పవన్ కలిశారు. ప్రధానితో సమావేశంపై ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. ఊపిరి సలపనంత బిజీ షెడ్యూల్ లోనూ ప్రధాని ఎంతో విలువైన సమయాన్ని తమ కోసం కేటాయించారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. "ప్రధాని మోదీని నేను మొదటిసారిగా గాంధీనగర్ లో కలిశాను.

### సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు

# నిర్మాణాలు వద్దు

### మాదాపూర్‌లోని ఈదులకుంట చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్


### చెరువు శిఖాన్ని పూడ్చేసి నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించిన రంగనాథ్



ఈదులకుంటను సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈరోజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మాదాపూర్‌లోని ఈదులకుంట చెరువును ఆయన పరిశీలించారు. ఖానామెట్ గ్రామంలో 6.5 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు శిఖాన్ని పూడ్చేసి కొంతమంది బిల్డర్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. చెరువులోకి నీరు వచ్చే నాలాను బిల్డర్లు దారి మళ్లించినట్లు గుర్తించారు.తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అనుమతులు తీసుకున్నట్లు హైడ్రా కమిషనర్ గుర్తించారు. అక్రమంగా తీసుకున్న అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టినట్లు కమిషనర్ రంగనాథ్ గుర్తించారు. ఈ క్రమంలో అక్కడ సర్వే పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## దిలావర్‌పూర్ స్థానికులతో చర్చలు జరిపిన కలెక్టర్

- ఇథనాల్ పరిశ్రమ వద్దంటూ నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో స్థానికుల నిరసన









నిర్మల్,నవంబర్27,(నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమ పనులను నిలిపేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. తమ ప్రాంతంలో ఇథనాల్ పరిశ్రమ వద్దని స్థానికులు కొన్ని రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. వీరితో చర్చలు జరిపిన కలెక్టర్... పరిశ్రమ పనులకు బ్రేక్ ఇస్తున్నట్లు చెప్పారు.సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు కలెక్టర్ వారికి చెప్పారు. ఈ క్రమంలోనే పరిశ్రమ పనులు నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఇదిలా ఉండగా, దిలావర్‌పూర్ ఇథనాల్ పరిశ్రమ అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన అనుమతులను పునఃసమీక్షించాలని నిర్ణయించుకుంది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకునే దిశగా పరిశీలన చేస్తోంది. అవసరమైతే ఈ పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలని భావిస్తోందని సమాచారం.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు...

- 230 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 80 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 6 శాతానికి పైగా లాభపడ్డ అదానీ పోర్ట్స్ షేరు విలువ



న్యూఢీల్లీ,నవంబర్27,(నిజం చెపుతాం) దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు లాభాల్లో ముగిశాయి. ఇజ్రాయెల్–హిజ్బొల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మార్కెట్లకు కలిసొచ్చింది. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 230 పాయింట్లు లాభపడి 80,234కి చేరుకుంది. నిఫ్టీ 80 పాయింట్లు పెరిగి 24,274 వద్ద స్థిరపడింది.

## రఘురామ చిత్రహింసల కేసులో... విజయపాల్‌కు 14 రోజుల రిమాండ్

- కస్టడీలో రఘురామను చిత్రహింసలు పెట్టారంటూ విజయపాల్ పై ఆరోపణలు
- నాడు సీఐడీ అదనపు ఎస్పీగా ఉన్న విజయపాల్
- నిన్న అరెస్ట్ చేసిన ఒంగోలు పోలీసులు
- నేడు కోర్టులో హాజరుపరిచిన వైనం

ఒంగోలు,నవంబర్27,(నిజం చెపుతాం) ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ విశ్రాంత ఏఎస్పీ విజయపాల్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. విజయపాల్ ను నిన్న ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణ అనంతరం పోలీసులు అరెస్ట్ చేశారు. ఇవాళ ఆయనను గుంటూరు తరలించి, కోర్టులో హాజరుపరిచారు. విజయపాల్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరారు. రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెట్టడం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. దీని వెనుక కుట్రదారులు ఎవరో తేలాలంటే విజయపాల్ ను కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి ఉందని పోలీసులు కోర్టుకు వివరించారు. ఈ క్రమంలో, న్యాయస్థానం విజయపాల్ కు రెండు వారాల రిమాండ్ విధించింది.



## మృతుల కుటుంబలకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఆపదబంధావుడు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 27,(నిజంచెపుతాం):నారాయణపురం గ్రామానికి చెందిన రాసమల్ల అంజయ్య,అనారోగ్యం కారణంగా నిన్న రాత్రి మరణించారు.ఈ సందర్భంగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి.అనంతరం వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా కార్యదర్శిలు మందుగుల బాలకృష్ణ,ఏపూరి సతీష్, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రేడ్డి నరసింహ్మా,చేతుల మీదుగా 5,000 రూపాయలు,ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం మండలం మాజీ అధ్యక్షుడు ఎండి నహీం షరీఫ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య,మాజీ వార్డ్ నెంబర్ ఉప్పరగొని యాదయ్య,అంద యాదయ్య యాదవ్,బద్దుల యాదగిరి యాదవ్,రేవన పెల్లి గోపాల్,భిక్షం,మారగొని శంకర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు,బల్గూరి నవీన్ సాగర్,అబ్బనగోనీ వంశి యాదవ్, శీకీలామెట్ల హేమెంధర్,చెరుకుపల్లి శ్రీకాంత్,బానోతు గణేష్ నాయక్,కొండ నవీన్ గౌడ్,ఈసం శివ తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన పేదలందరికీ ఇండ్లు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి




ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

ఆలేరు నవంబర్ 27 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ నగర్ మహాలక్ష్మి రైస్ మిల్ ప్రాంతంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ పట్టణంలో వందలాది మంది పేదలు ఇల్లు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని,గతంలో ఉమ్మడి కుటుంబంలో ఉండి వివాహాలు జరిగి అద్దె ఇళ్లల్లో దశాబ్దాలుగా కాలం వెల్లదీస్తున్నారని,ప్రభుత్వాలు పేదవారి సొంతింటి కోసం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత మర్చి పోతున్నారని,వేలాది కుటుంబాలు చాలీ చాలని జీతాలతో అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారని అన్నారు.గత 15 సంవత్సరాలుగా పేదలకు తెల్ల రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేయలేదని దీనివల్ల ప్రభుత్వాలు ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోలేని పరిస్థితిలో పేదలు ఉండిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటింటికి సిపిఎం లో భాగంగా ప్రజలను కలిసినప్పుడు అనేక మంది ఇండ్లు ఇళ్ళ స్థలాల కోసం తెల్ల రేషన్ కార్డుల కోసం అనేక అవస్థలు పడుతున్నట్టుగా సిపిఎం నాయకత్వ బృందానికి తెలిపినట్టు ఆయన తెలిపారు.పట్టణంలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని లేని యెడల దీనిపై భవిష్యత్తులో పేదలందరినీ సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఘనగాని మల్లేశం,మోరిగాడి అజయ్,వడ్డెమాను విప్లవ్,బోనగిరి గణేష్,కాసుల నరేష్,మాదని,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణలో ప్రభుత్వం విఫలం.. ఉట్కూరి అశోక్ గౌడ్



డ్రగ్స్ దొరికిన పరిశ్రమ ముందు బీజేపీ ఆధ్వర్యంలో నిరసన

యాదగిరిగుట్ట,నవంబర్ 27 (నిజంచెపుతాం)

డ్రగ్స్ నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు.మండలంలోని రామాజీపేట గ్రామంలో మూతపడిన యాదాద్రి ఫార్మా కంపెనీ తయారైనటువంటి 120 కిలోల నిషేధిత సింథటిక్ డ్రగ్స్ దొరకడంతో బుధవారం కంపెనీ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ. యాదగిరిగుట్ట పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి మూతపడిన యాదాద్రి ఫార్మా కంపెనీలో నిషేధిత డ్రగ్స్ తయారై వివిధ రాష్ట్రాలకు ఎగుమతి చేయడం చాలా తీవ్రమైన చర్య అని యువతను మత్తుకు బానిస చేస్తూ కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నటువంటిని డ్రగ్స్ ను నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.టోల్ గేట్ వద్ద పోలీసులు 24 కోట్ల విలువచేసేటువంటి డ్రగ్స్ ను పట్టుకోవడంతో రాష్ట్రంలో ఒక్కసారిగా అలజడి రేగిందని ఇంత మొత్తంలో డ్రగ్స్ ఈ ప్రాంతంలో పట్టుబడడం బాధాకరమైన విషయమని రాష్ట్రంలోని నిఘా సంస్థలు అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ యొక్క నిషేధిత డ్రగ్స్ లో పెద్దలు చేయి ఉందని గత పాలకులు ప్రస్తుత పాలకులు కూడా దీంట్లో ప్రమేయం ఉందని లేకుంటే ఇంత పెద్ద ఎత్తున ఉత్పత్తి సాధ్యం కాదని అన్నారు ఇదే కంపెనీ గతంలో ప్రవాహ లాబరేటరీ పేరు మీద ఉన్నది అది మూతపడినాక పేరు మార్చి ఇలాంటి పనులు చేస్తుంటే అధికారులు ఉండి ఏం చేస్తున్నట్టు వీటి పైన నియంత్రణ లేకపోవడం వల్ల యువత మత్తు కి బానిసలై తమ జీవితానికి కోల్పోతున్నారు ఇంత పెద్ద ఎత్తున సంఘటన జరిగినా కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించి దీని వెనక ఉన్నటువంటి పెద్ద శక్తులు ఎవరో సమాజానికి తెలియజేసి వారిని కఠినంగా శిక్షించలనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అచ్చయ్య,గుంటిపల్లి సత్యం,యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శి సంతోష్, ఆకుల చంద్రమౌళి,భానుచందర్,మందోజీ నరేష్, గోపగాని ప్రసాద్,నరేష్, రాజిరెడ్డి, బీరు మల్లయ్య, కామిటి కారి కృష్ణ, శివరాత్రి వంశీ, శివ, మహేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హలో బిసి చలో ఢిల్లీ గోడ పత్రిక ఆవిష్కరణ



-జాతీయ స్థాయిలో బీసీ కులగణనను చేపట్టాలి

-మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందే........లింగంగౌడ్

మిర్యాలగూడ నవంబర్ 27 (నిజం న్యూస్) బీసీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 5,6 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. బీసీల చలో ఢిల్లీకి సంబంధించిన గోడపత్రికలను స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బీసీ కుల సంఘాలతో కలిసి విడుదల చేసిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ పేరుకే 50 శాతం పైగా బీసీల జనాభా ఉందని కానీ ప్రాతినిధ్యంలో మాత్రం 15 శాతం కూడా దాటడం లేదని అన్నారు అసెంబ్లీ,పార్లమెంటు సీట్లన్ని అగ్రకులాలకే అగ్రిమెంట్లుగా మారుతున్నాయని బీసీలకు ఎలాంటివి కూడా దక్కడం లేదని ఆయన విచారణ వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం జనవరి 2025 లో చేపట్టే జాతి జనగణనలో బీసీ కులగణన చేయాలని అంతేకాకుండా బీసీల జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం అసలే ఉండడం లేదని చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లింగంగౌడ్ డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,సందేన బోయిన జయమ్మ, తిరందాసు విష్ణు,చేగొండి మురళి యాదవ్,ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, మండలి సావిత్రి,దాశరాజు జయరాజు, శరత్ ,శ్రీధర్ ,తిరుపతయ్య ,సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు మండలం లో నిర్మించిన కాలువలను పూర్తి చేసి సాగు నీరు అందించాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

ఆలేరు నవంబర్ 27 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పరిధిలోని టంగుటూరు,పటేల్ గూడెం గ్రామలలో దేవాదుల ప్రాజెక్టు లో భాగంగా గత 15 సంవత్సరాల క్రితం నిర్మించిన అసంపూర్తి కాలువలను సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ తమ బృందంతో పరిశీలించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఆలేరు ప్రాంతానికి సాగు నీరు అందించాలని దేవాదుల ప్రాజెక్టు లో భాగంగా అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి కాలువలను తవ్వి, లైనింగ్ వేశారు కానీ ఎక్కడ నుండి ఐతే సాగు నీరు అందించాలో అక్కడ నుండి కాలువలను పూర్తి చేయకుండా,ఆలేరు ప్రాంతానికి సాగు నీరు అందించకుండా పాలక వర్గాలు గత 15 సంవత్సరాలు గా నిర్లక్ష్యంగా వ్యవహరించినారని,కాలువలలో పిచ్చి మొక్కలు పెరిగి నిరుపయోగంగా ఉన్నాయన్నారు.సాగుకు యోగ్య మైన భూములను సేకరించి కాలువలను తవ్వి వృధాగా వదిలివేయడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.ఈ ప్రభుత్వమైనా స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ లు స్పందించి ఆసంపూర్తిగా ఉన్న కాలువలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి,రైతు లకు నష్ట పరిహారం రాని వారికి 2013 పునరావాస చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆలేరు ప్రాంత రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన,పోరాటాలను చేస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఎ.ఇక్బాల్,మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య,నల్లమాస తులసయ్య,దాసి శంకర్,గనగాని మల్లేశం,మడిపల్లి ఉప్పలయ్య,కూరాకుల మల్లికార్జున్,గ్యరా అశోక్,నల్లమాస ఉదయ్,మాదాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ కుటుంబానికి ఆర్థిక సహాయం



### ఐక్యతకు పిలుపునిచ్చిన రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి

మిర్యాలగూడ నవంబర్ 27 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుడు మల్లవరపు సత్యనారాయణ పక్షవాతం బారిన పడి, అనారోగ్యంతో షాపు నడపలేని పరిస్థితిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గమనించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి, తన సహకారంతో నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు జంపాల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహ, ఇతర సభ్యుల సహకారంతో రూ.16,500 ఆర్థిక సహాయాన్ని బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్యలు ఎదురైతే సంఘానికి తెలియజేయాలని, అవసరమైన సహాయం అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. నాయి బ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండి, ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు పరస్పర సహకారం అందించాలని, సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సహాయం అందజేసిన వారిలో కేతపల్లి యాదగిరి, గోలి యాదగిరి, రాచమల్ల పెద్ద వీరయ్య, రాయించు స్వామి, అలుగుబెల్లి వెంకట్, మహేశ్వరపు రవి, ఇటికాల సత్యనారాయణ, నేరేడు కొమ్మ వెంకన్న, మహేశ్వరపు నరేష్, మానియాస్ యాదగిరి, రామకృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.పట్టణ కార్యదర్శి, కోశాధికారి సైదులు, వెంకన్న తదితరులు సహాయం అందించినవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం నాయి బ్రాహ్మణ కుటుంబాల్లో ఐక్యతకు స్ఫూర్తిగా నిలుస్తుందని సంఘం సభ్యులు అభిప్రాయపడ్డారు.

## సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ వివాహ వేడుకలో బిఎల్ఆర్



మిర్యాలగూడ, నవంబర్ 27(నిజం న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహ వేడుక హైదరాబాద్ శంషాబాద్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నేడు ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రముఖులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రత్యేక ఆహ్వానితులుగా వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ, "ఇటువంటి వేడుకలు సమాజంలో కుటుంబ అనుబంధాలు మరియు మానవీయ విలువలను బల పరుస్తాయి," అని అభిప్రాయపడ్డారు.ఈ వేడుకలో పోచారం శ్రీనివాసరెడ్డి, పూనాకల్లు ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వంటి ప్రముఖులు కూడా పాల్గొన్నారు.బిఎల్ఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వేదికపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ వివాహం కుటుంబం మరియు రాజకీయ నాయకుల మధ్య బంధాలను మరింత బలపరచిందని అన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం



మిర్యాలగూడ, నవంబర్ 27 (నిజం న్యూస్). కార్తీక మాసం పుణ్యదినాన్ని పురస్కరించుకొని వెంకటాద్రిపాలెం శివారులోని దుర్గా నగర్ వద్ద గల విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మిర్యాలగూడ కార్పెంటర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అశోక్ చారి దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గడగోజు చంద్రశేఖర్, చేర్యాల వెంకటాచారి, ఇనుగుర్తి గోవర్ధన చారి, సొల్లేటి నరసింహ చారి, కార్పెంటర్స్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి వెంకటాచారి, విశ్వకర్మ కమిటీ మా యజ్ఞ మాజీ చైర్మన్ సల్లోజు శ్రీనివాస్ చారి, వైస్ చైర్మన్ గుంటోజ్ జి5 వాసు, దేవులపల్లి యాదగిరి చారి, చొల్లేటి నాగ చారి తదితర పెద్దలు పాల్గొన్నారు.ఆయన అందించిన ప్రసాదాన్ని భక్తులు స్వీకరించి స్వామివారి కృపను పొందారు. భక్తుల ఆదరణతో భక్తి పూర్వకంగా సాగింది.

## నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పిలుపు



మిర్యాలగూడ నవంబర్ 27 (నిజం న్యూస్)

నవంబర్ 29, 2024 న నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సారథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి.మిర్యాలగూడ నియోజకవర్గంలోని బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ వైస్ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం వివరాలు:కార్యక్రమం: దీక్షా దివస్స్థలం: బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్, నల్లగొండసమయం: ఉదయం 9 గంటలకుతేది: 29.11.2024 (శుక్రవారం)ఈ దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమంలో కీలకమైన రోజు. 2009 నవంబర్ 29 న కె.సి.ఆర్ గారు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజు. ఈ దీక్షను పండగలా జరిపి, కె.సి.ఆర్ త్యాగం, సాహసాన్ని మరువకుండా తెలంగాణ ఉద్యమం పై ప్రేమాభిమానాలను వ్యక్తం చేయాలి.ఈ దీక్షా దివస్ కార్యక్రమం ద్వారా బి ఆర్ ఎస్ కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన వారు, కె.సి.ఆర్ గారి పోరాటం మరియు త్యాగం పై తమ అభిమానాన్ని చాటుకునే ఒక మంచి అవకాశం.మిర్యాలగూడ నియోజకవర్గం లో ఉన్నటువంటి క్రియాశీల కార్యకర్తలు ఈ దీక్షా దివస్ లో పాల్గొని విజయవంతం చేయాలని, దీన్ని మరింత విస్తృతంగా ప్రచారం చేసి, అందరూ పాల్గొనడానికి నిర్ధారించాలని నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు.

ఇట్లు,బి ఆర్ ఎస్ ఆఫీస్, మిర్యాలగూడ

## ఆలేరు లో ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 14 ఫుట్బాల్ జట్ల ఎంపికలు

ఆలేరు నవంబర్ 27 (నిజం చెపుతాం)68వ పాఠశాల క్రీడల్లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఫుట్బాల్ అండర్ -14 బాల బాలికల జట్ల ఎంపికలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నవంబర్ 29వ తేదీన శుక్రవారం నాడు నిర్వహించబడుతాయని యాదాద్రి భువనగిరి జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ తెలిపారు.ఫుట్బాల్ ఎంపికలో పాల్గొనే బాల బాలికలు అండర్ - 14 విభాగంలో 1-1-2011తేదీ తర్వాత జన్మించిన బాల బాలికలు బోనఫైడ్ మరియు ఆధార్ కార్డ్ తీసుకొని ఈ ఎంపిక పోటీలో పాల్గొనవచ్చునని మరిన్ని వివరాలకు వివరాలకు కార్యనిర్వహక కార్యదర్శి గడసంతల మధుసూదన్ సెల్:9000989671 సంప్రదించాలని కోరారు.

## సర్వేల్ గురుకుల పాఠశాల నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




దివిస్ లేబరేటరీ వారి సౌజన్యంతో సర్వేలు గురుకులానికి చేయూత

సమస్థాన్ నారాయణపురం ,నవంబర్ 27,(నిజం చెపుతాం) :సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేలు గ్రామంలో నూతనంగా నిర్మించిన గురుకుల పాఠశాలను బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు.అదే విధంగా దేశంలోనే మొట్ట మొదటిదైన సర్వేలు గురుకుల పాఠశాలకు దివిస్ లేబరేటరీస్ యాజమాన్యం చేయూతనందించింది. ఆ గురుకులానికి రూ.1 ఒక కోటి విలువైన డ్యూయల్ డెస్కులు,మంచాలు,పరుపులు,బ్లాంకెట్లు,డైనింగ్ టేబుళ్ళ,ప్రయోగశాల పరికరాలు,గ్రంథాలయం టేబుల్లు,బీరువాలు ఉపాధ్యాయులకు అవసరమైన టేబులు కుర్చీలు,ఇతర పరికరాలు బహుకరించారు.కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి ఈ గురుకుల పాఠశాలకు రూ 1ఒక కోటి విలువైన పరికరాలను సమకూర్చామని దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం గ్రామంలో చికెన్ వ్యర్థాల మాఫియా అరికట్టాలి - సబ్ కలెక్టర్ శ్రీనివాస్ శర్మ కి వినతిపత్రం

మిర్యాలగూడ నవంబర్ 27 (నిజం న్యూస్)

మిర్యాలగూడ రూరల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో చికెన్ వ్యర్థ పదార్థాలను చాపల చెరువులో కలిపి చేపలను పెంచే నిర్లక్ష్యమైన చర్యలపై మిర్యాలగూడ వాసి మూడవత్ జగన్ నాయక్ నేతృత్వంలో సబ్ కలెక్టర్ శ్రీనివాస్ శర్మ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.చికెన్ వ్యర్థాల వల్ల చెరువులో పెరిగిన చేపలను ప్రజలు తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు తెలిపారు. చెరువు నీరు బోర్లలోకి చేరడం వల్ల ప్రజల ఆరోగ్యానికి, పశువుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, దీనిని తక్షణమే అరికట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సూర్య నాయక్, ఖురాన్, తరుణ్, పవన్ పాల్గొన్నారు. వారు గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.



## తుంగతుర్తిలో ఘనంగా సూర్యకిరణ్ జన్మదిన వేడుకలు



తుంగతుర్తి, నవంబర్ 27, నిజం చెపుతాం

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పెద్ద కుమారుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు సూర్య కిరణ్ జన్మదిన వేడుకలను బుధవారం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పెట్ల శంకర్, నాయకులు రుద్ర రామచంద్రు, మండల మహిళా అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, బొంకూరి నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పెద్ద బోయిన అజయ్, పోలెపాక అంజయ్య, ఆకారపు సైదులు, జిలాని, చీకటి యాకయ్య, పాష, కృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెట్ల ముకుందాపురం లో అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవం



పెన్ పహాడ్ నవంబర్ 27 నిజం చెబుతాం:

మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో బుధవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు 41 రోజు దీక్ష పూర్తి చేసుకుని అయ్యప్ప మాలధారణ స్వాములు అంగరంగ వైభవంగా ఇరుముడి మహోత్సవం కార్యక్రమం జరిపినారు 20 వ సారి సీనియర్ గురు స్వామి సలిగంటి నాగయ్య, 12వ సారి చెరుకుపల్లి నాగేశ్వరరావు గురుస్వాములచే ఇరుముడి కార్యక్రమము చేపట్టినారు శబరిమలై లో అయ్యప్ప స్వామికి నెయ్య అభిషేకం కొరకు కొబ్బరి టెంకాయ లో ఆవు నెయ్యిని బంధువులు గ్రామ ప్రజలు టెంకాయల నింపి భక్తిశ్రద్ధలతో ఇరుముడి మహోత్సవంలో పాల్గొని స్వాములను శబరిమలైకి సాగనంపినారు ఈ కార్యక్రమాలు అయ్యప్ప భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గడ్డం కోటి గురుస్వామి, అనంతుల గోపాలకృష్ణ గురుస్వామి, అనంతుల సతీష్, మొదల గోపి, అనంతల నాగలింగం, మన్నె హరీష్, ఉప్పల వినయ్, సింగం వెంకన్న, స్వాములు ఇరుముడి మహోత్సవం ముగించుకొని శబరిమలై శబరిమలై యాత్రకు బయలుదేరినారు కార్యక్రమంలో కొండమీది గోవిందరావు ధర్మపత్ని పాల్గొన్నారు ....

## మిరపలో భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం పై క్షేత్ర పరిశీలన




పెన్ పహాడ్ నవంబర్ 27 నిజం చెబుతాం:

మండల పరిధి లో గాజుల మల్కాపురంలో నల్లబోతు వెంకటరెడ్డి క్షేత్రంలో మిరపలో భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకంపై క్షేత్ర పరిశీలననిర్వహించినట్లు కే.వి.కే-గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగాఅధిక దిగుబడులు సాధించడానికి కీలక పాత్ర పోషించేది నేలలోని సారం. భూసారం పెంచడానికి వివిధ రకాల ఎరువులను మోతాదుకి మించి, విచ్చలవిడిగా వాడడం వలన పోషకాల అసమతుల్యత ఏర్పడి పంట దిగుబడులు తగ్గుతున్నాయి. భూ భౌతిక స్థితులు దెబ్బతిని నేలలు చౌడు బారుతున్నాయి. కావున ఈ సమస్యలను అధిగమించడానికి నేల స్థితిగతులను తెలుసుకొని సమగ్ర పోషక యాజమాన్యం చేపట్టాలి. భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని తెలిపారు. కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త డి.ఆదర్శ్ మిరపలో చీడపీడలను గుర్తించి తగిన యజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కే వి.కే శాస్త్రవేత్తలు ఎ. కిరణ్, డి. ఆదర్శ్ రైతులు రణవోతు వీరా రెడ్డి, నాతల వెంకీ రెడ్డి, బండి శ్రీనివాస్ రెడ్డి,నాగుల వెంకీ రెడ్డి, బండి సత్యవతి , కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు...

## అయ్యప్ప స్వామి దేవాలయంలోకార్తీక మాసం చివరి బుధవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు.



**అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ద్వారా అన్నదాన వితరణ.**

నేరేడుచర్ల నవంబర్ 27 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్లపట్టణ పరిధిలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు 200 స్వాములకు అన్న వితరణ నిర్వహించడం జరిగింది అయ్యప్ప స్వాములు అన్నదాత దొండపాటిసంజీవరెడ్డి వనమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్న వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి అయ్యప్ప స్వామి గురు స్వాములు చిన్నపల్లి శ్రీనివాస్ ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి గురు స్వాములు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి లక్ష్మారెడ్డి యారవ సురేష్ దేవులపల్లి శంకరాచారి కిషోర్ రామ్ రెడ్డి అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## వైకుంఠపురం గ్రామంలో నర్సరీని సందర్శించిన ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి



నేరేడుచర్ల నవంబర్ 27 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో జరుగుతున్న నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ ,బెడ్ అమర్చుట పనుల ను పరిశీలించడం 8 వేల మొక్కలకు నర్సరీ ద్వారా బ్యాగులో మట్టి నింపటంజరిగింది. ఇట్టి పనుల్లో మట్టి ఎరువులు ఉపయోగించి నాణ్యతతో కూడిన పనిని పరిశీలించి పనులను చేయవలసిందిగా వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వేణుగోపాల్ గ్రామపంచాయతీ కార్యదర్శి వర్య నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ అనిత గ్రామపంచాయతీ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు తదితరులుపాల్గొన్నారు.

## డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన పోస్టల్ స్టిక్కర్స్ ఆవిష్కరణ




హుజూర్ నగర్ నవంబర్ 27 నిజం చెపుతాం

నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతనహుజూర్ నగర్ లోని గోవిందపురంలో అంబేద్కర్ విగ్రహం విగ్రహానికి పూలమాల వేసి హుజూర్ నగర్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన పోస్టల్ స్టిక్కర్స్ ఆవిష్కరించి. వారు మాట్లాడుతూ మాల జాతి ఆత్మగౌరవం కోసం మాల జాతి ఉనికి కోసం వీళ్ళు ఎంత అనేవారికి తగిన బుద్ధి చెప్పే విధంగా మన సత్తా చాటాల్సిన సమయం వచ్చింది అని అన్నారు.ప్రతి ఒక్క మాల బిడ్డ పోరాడాలని అన్నారు. మాల జాతి గళం విప్పి పిడికిలెత్తి నిగ్గదీసి అడిగే సమయమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మాలలు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ సభ్యులు, మాల కుటుంబ సభ్యులు పెద్దమాలలో యువకులు ఇట్టిమాళ్ళ బెంజిమెన్,జిల్లా కో కన్వీనర్, గొట్టిముక్కుల రాములు, ఇట్టిమాళ్ళ శీను, దాసరి పున్నయ్య,కందుల వెంకటేశ్వర్లు, పాశం నరసింహారావు, ఇట్టి మల్ల వినోద్,పాలడుగు రాజు, దాసరి రాములు, ఇట్టి మల్ల రామకృష్ణ, స్వామి,అంబేద్కర్, కొచ్చర్ల ప్రసాద్,బెనర్జీ,బాబు, కిషోర్, లచ్చి నర్సు,నాగయ్య, బిక్షం, గురు స్వామి, కృష్ణ, ఏసు, గురవయ్య, శీను,ఉపేందర్, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29వ తేదీన జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.



బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి లంకెపల్లి నాగార్జున.

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల నవంబర్ 27( నిజం చెపుతాం న్యూస్):

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ఆదేశాల మేరకుమాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పిలుపు మేరకు హుజూర్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ ఒంటెద్దు నర్సింహా రెడ్డి ఆదేశానుసారంగా.. ఈ నెల 29న జిల్లా కేంద్రమైన సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న "దీక్షా దివస్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి లంకెపల్లి నాగార్జున అన్నారు.సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సూర్యాపేట బీఆర్ఎస్ పార్టీ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో(ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం) అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఉద్యమ నేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడంతో తెలంగాణలోనే కాకుండా, దేశ వ్యాప్తంగా అప్పటి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి వచ్చి తప్పని పరిస్థితుల్లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించిందని, అందుకే ఈ నెల 29న నిర్వహించే దీక్షా దివస్ ను విజయవంతం చేయాలని, కేసీఆర్ దీక్షా దివస్ గురించి పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలని మనవి చేశారు. ఈనెల 29వ తేదీన ఉదయం 10:00 గంటలకు ప్రారంభమయ్యే దీక్షా దివస్ కార్యక్రమానికి ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతి గ్రామం నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని సోషల్ మీడియా వారియర్స్, పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు, అభిమానులు, అధిక సంఖ్యలో హాజరుకావాలని హుజుర్ నగర్ సోషల్ మీడియా ఇన్చార్జి లంకెపల్లి నాగార్జునబుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలోజిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నాగులవంచ వాసు, గరిడేపల్లి మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు కొత్త సతీష్, వీరస్వామి, గరిడేపల్లి మండల సోషల్ మీడియా కార్యదర్శి తెల్లబాటి నరేష్,హుజుర్ నగర్ మండల సభ్యులు వెంకటేష్ గౌడ్, నేరేడుచెర్ల మండల సభ్యులు కనకరాజుల రాంబాబు,మఠంపల్లి మండల సభ్యులు నందిపాటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహనకార్యక్రమం

హుజూర్ నగర్ నవంబర్ 27 నిజం చెపుతాం



ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు హుజూర్నగర్ సీఏ చరమంద రాజు ఎస్సై ముత్తయ్య పట్టణ%శీ%లోనీ చైతన్య హై స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. సీఐ చరమంద రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.

## బాల్య వివాహరహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

చివ్వముల ప్రతినిధి నవంబర్ 27 నిజం చెబుతాం:

బాల్యవివాహాలను నిర్మూలించాలంటే సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని అందుకు అందరం కలిసి బాల్యవివాహాలను జయము ప్రోత్సహించము అని ప్రతిజ్ఞ కోణాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి పిలుపునిచ్చారు

యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ ఆధ్వర్యంలో స్థానిక ఇమామ్ పేట మోడల్ స్కూల్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల,నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈరోజు దేశవ్యాప్తంగా బాల్య వివాహ ల నిర్మూలనకై అన్ని జిల్లాల్లో ఒకేసారి ప్రతిజ్ఞ చేస్తున్నారని ఇది బాలల యొక్క భవిష్యత్తుకు ఎంతో కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని సూర్యపేటకై నిరంతరం శ్రమించాలని కోరారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని పారాలిగల్ వాలంటీర్ల ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు

బాలలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అందిస్తామని తెలిపారు మరో అతిథి జిల్లా సంక్షేమ అధికారి శ్రీ నరసింహ రావు మాట్లాడుతూ సంక్షేమ శాఖ ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాల బాలికల శ్రేయస్సుకై అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు

క్షేత్రస్థాయిలో బాల్య వివాహ నిరోధక అధికారులు నిరంతరం పనిచేస్తూ ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే వెళ్లి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ బాలలను వారి యొక్క విద్య కొనసాగేలా చూస్తున్నట్లు తెలిపారు ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ టీం సభ్యులు సోమయ్య వెంకటేష్ అలేందర్ అంజలి కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బార్ అసోసియేషన్ బాధ్యులు సుదర్శన్ మల్లయ్య ప్రవీణ్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం శివకుమార్ సతీష్ కళాశాల బాధ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ అగ్నిగుండం



గరిడేపల్లి నవంబర్ 27 నిజం చెబుతాం:

మండల పరిధిలోని గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ తాంత్రి పూజారి పల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు గ్రామాలలో పురవీధులలో నగర సంకీర్తన , దేవాలయంలో విఘ్నేశ్వరుని హెూమం , సాయంత్రం సంధ్యా వేళలో అగ్నిగుండం ప్రవేశం అగ్నిగుండం ప్రవేశం అనంతరం శ్రీ విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర ,శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి, మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది ఇట్టి కార్యక్రమములో మాల ధారణ స్వాములు గడ్డిపల్లి ఎర్రకుంట రాఘవాపురం గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అయ్యప్పలకు బిక్ష , వివిధ గ్రామాల ప్రజలకు అన్న ప్రసన్న కార్యక్రమం ఏర్పాటు చేసినారు ....

## 29న జరిగే దీక్షా దివస్ ను విజయవంతం చేద్దాం



హుజూర్ నగర్ నవంబర్ 27 నిజం చెపుతాం

కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి హుజూర్నగర్ టిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వక అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నాడు తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేయడానికి కెసిఆర్ సకలజనులను సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన మహెూన్నతమైన చారిత్రక ఘట్టానికి నాంది పలికిన 29 నవంబర్ 2009 న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష ను యాది చేసుకుంటూ 29 న ఉదయం 10 %గావీ% గంటల నుండి 1:00 %ూవీ% గంట వరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమానికి హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేద్దాంమని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి పిలుపునిచ్చారు అమరవరంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కెసిఆర్ తెలంగాణ ప్రజల్లో బావ చైతన్యాన్ని రగిలించి తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన తీరును రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన త్యాగాలు, ఉద్యమాలు. పోరాటాలు వంటి అనేక చారిత్రక సంఘటనల నుండి నేటి తరం యువతకు విద్యార్థులకు ,ప్రజల కు ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని నింపేలా అప్పటి సంఘటనలను ఉద్యమ ఘట్టాలను వివరించేలా కార్యక్రమాలు ఉంటాయన్నారు నాడు కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నాయకత్వంను ఉద్యమకారులను అనేక నిర్బంధాలకు గురిచేసి వందల సంఖ్యలో అక్రమ కేసులు పెట్టి పలుమార్లు జైలుకు పంపిన ఏనాడు భయపడకుండా ప్రత్యేక రాష్ట్ర లక్ష్యాన్ని నెరవేర్చుకున్నామన్నారు అదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా బాతరాజు దశరథ, వడ్డెబోయిన వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 27(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక హైదరాబాద్ చౌరస్తాలోని పెన్షనర్ భవనంలో మంగళవారం రోజు జరిగిన జిల్లా సదస్సులో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా నూతన కమిటీని అసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ప్రకటించడం జరిగినది. ఈ సందర్భంగా పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ...సమాజంలోని అత్యంత ముఖ్యమైన సేవా వృత్తుల్లో రచకరుతో ఒకటనే ప్రాచిన కాలం నుండి ఈ వృత్తికి ఎనలేని ప్రాధనంత ఉన్నదని గ్రామీణ ముఖ్య వృత్తులలో రజక వృత్తి ఒకటనే రజక వృత్తి వాషింగ్,ఐరన్ లాంటి పనులలో ఆధునాతన సంతరించుకుంటున్నాయని ఈ వృత్తిలోకి అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించి వేలకోట్ల రూపాయలు అర్జిస్తున్నాయి అన్నారు.జిల్లా అధ్యక్షులుగా భాతరాజు దశరథ, ప్రధాన కార్యదర్శిగా వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా వడ్డెమాను బాలరాజు, అవనిగంటి స్వామి,రాచకొండ రమేష్,జిల్లా సహాయ కార్యదర్శిలుగా వడ్డెమాను రవి,బొడ్డుపల్లి సతీష్,గుండాల భాస్కర్, కోశాధికారిగా ముదిగొండ కృష్ణ,సలహాదారులుగా బొడ్డుపల్లి మైసయ్య, ఎలిమినేటి నగేష్,భాతరాజు యాదయ్య,జిల్లా కమిటీ సభ్యులుగా పొన్న ఉప్పలయ్య,మెతుకు అంజయ్య,ఎలిమినేట్ మురళీకృష్ణ,ఐతరాజు రాములు,వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 1వ తేది నుండి 3వ తేది వరకు భువనగిరి అసెంబ్లీ పరిధిలోని మండల కేంద్రాలలో బైక్ ర్యాలీని విజయవంతం చేయండి



డిసెంబర్ 4న సభలను విజయవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 27(నిజం చెపుతాం)

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో భువనగిరి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీభువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మరియ భువనగిరి అసెంబ్లీ యాత్ర ప్రముక్ శ్రీ మాయ దశరథ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా 6 గ్యారంటీలు వైఫల్యంపై అదేవిధంగా ఏ వర్గానికి కూడా న్యాయం చేయాలని ఈ యొక్క ప్రభుత్వ పూర్తిగా వైఫల్యాన్ని ప్రజల వద్దకు తీసుకుపోవడానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 1వ తేది నుండి 3వ తేది వరకు భువనగిరి అసెంబ్లీ పరిధిలోని మండల కేంద్రాలలో బైక్ ర్యాలీలు నిర్వహించి డిసెంబర్ 4వ తేదీ రోజున సభలను విజయవంతం చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్త,జిల్లా యాత్ర సహ ప్రముక్ ఏల చంద్రశేఖర్,భువనగిరి అసెంబ్లీ యాత్ర సహ ప్రముక్ సురకంటి జంగారెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు నార్ల నర్సింగ్ రావు,జిల్లా నాయకులు పట్నం శ్రీను,శ్యామ్ సుందర్ రెడ్డి,వైజయంతి, యాదిరెడ్డిగారు,భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం,బీజేపీ మండల అధ్యక్షులు చిరిక సురేష్ రెడ్డి,వలిగొండ మండల అధ్యక్షుడు సుదర్శన, పొచంపల్లి పట్టణ అధ్యక్షులు సాయేష్, పొచంపల్లి మండల అధ్యక్షులు రాజు యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు డి ఎల్ ఎన్ గౌడ్, బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,రాళ్లబండి కృష్ణమాచారి,ఉడుత భాస్కర్,మంగు నర్సింహ రావు,నరేష్ యాదవ్,నాగు వినోద్, నాయకులు పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ ఆశయాలు చాలా గొప్పవి





సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 27(నిజం చెపుతాం)

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గారు ఉదయం నడక వాకింగ్ లోనే గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వారి మృతికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...ప్రజా నాయకుడు ప్రసాద్ గారు విద్యార్థి దశ నుండి ప్రజా ఉద్యమాలలో ప్రజాసంఘాలలో ఖమ్మం జిల్లా పార్టీ నిర్మాణంలో క్రియాశీల పాత్ర వహించారని ముఖ్యంగా భూ పోరాటంలో కార్మికులనుఐక్యపరిచి హక్కుల సాధనకు కృషి చేశారని అన్నారు వారి మరణం ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ నాయకులు ఎండి బాబా చందు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా పాదయాత్రకు తరలి వెళుతున్న ఉద్యమకారులు



వలిగొండ నవంబర్ 27 (నిజం చెపుతాం)

వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం కరీంనగర్ జిల్లాలో నిర్వహించు తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్ర కు తరలి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, రామన్నపేట మండల తెలంగాణ ఉద్యమకారులు. కరీంనగర్ జిల్లాలో రెండు రోజులు నిర్వహించి మహా పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడకు వేలాది తెలంగాణ ఉద్యమకారులతో నిర్వహిస్తున్నారు. ఈ మహా పాదయాత్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారులందరూ ఈ మహా పాదయాత్ర ను నిర్వహిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ఉద్దేశంతో కరీంనగర్ నుండి వేములవాడ వరకు మహాపాదయాత్ర కు వేలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందుకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడానికి కాలయాపన చేయడం వలన కరీంనగర్ జిల్లాలో ఈ మహాపాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ పాదయాత్రను రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాపాదయాత్ర విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మన తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఐక్యతను చాటి తెలంగాణ %శ్రీ%ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చుకొనుట కొరకు ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు ఈ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య, తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు గందమల్ల బాలయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళ అధ్యక్షురాలు గందమల్ల మల్లమ్మ, మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్, బత్తిని రవి, మల్లం వెంకటేశం, బత్తిని సహదేవ్, కన్నె కంటి శ్రీనివాసచారి,కదిరేణి స్వామి, శీలం ఇందిర, కొండూరు సత్తయ్య తదితర తెలంగాణ వాదులు ఈ పాదయాత్రకు తరలి వెళ్తున్నారు.

## వైద్యుత్ నిర్లక్ష్యం రోగి మృతి



వేరే గ్రూపు రక్తం ఎక్కించడంతో రోగి మృతి

కాకినాడ, నవంబర్ 27 (నిజం ప్రతినిధి):

ఓ వైద్యుడు నిర్లక్ష్యం కారణంగా మహిళా రోగం మృతి చెందింది. ఓ పాజిటివ్ రక్తం బదులు ఏపీ పాజిటివ్ రక్తం ఎక్కించడంతో ఓ మహిళ రోగ మృతి చెందిన ఘటన బుధవారం కాకినాడ జిజిహెచ్ లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు కి చెందిన భావన శిరీష ఏజ్ 34 గత నాలుగేళ్ల నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతుంది. ఇటీవల మన అమలాపురం కిమ్స్ హాస్పిటల్ చేర్చారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఈనెల 4న కాకినాడ జి జే హెచ్ లో చేర్చారు. ఆమెకి రక్తం తక్కువగా ఉండటంతో మంగళవారం సాయంత్రం ఓ పాజిటివ్ హక్కు ఎక్కించాల్సి ఉంది. ఈ క్రమంలో విధుల్లో ఉన్న హౌస్ సర్జన్ ఓ పాజిటివ్ బ్లడ్ బదులు ఏపీ పాజిటివ్ రక్తం ఎక్కించాడు. దాంతో దాంతో అమ్మ ఆరోగ్యం వికటించింది. జిజిహెచ్ లోని ఎంఎంసియు టూర్ లో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. దాంతో మృతురాలు బంధువులు ఆవేదన వ్యక్తం చేసి నిరసన వ్యక్తం చేశారు. వైద్యుత్ నిర్లక్ష్యం కావాలని తమ కుమార్తె చనిపోయిందని నిరసన తెలిపారు. దీనిపై ఆసుపత్రి సూపర్డెంట్ ఇతర అధికారులు ముదిరాజ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

## పరిశ్రమల్లో స్థానిక యువతకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించాలి....



ఏ ఐ వై ఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) నవంబర్ 27 :-...

ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు

కాకినాడ జిల్లా కాకినాడ అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ముఖ్య నేతల సమావేశం ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్డు జీ కన్వెన్షన్ హాల్ దగ్గర జరిగింది ఈ సమావేశానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గరగా బాబ్జి అధ్యక్షత వహించారు ముందుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము వచ్చిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని లేనిపక్షంలో ప్రతి నిరుద్యోగి 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ వుసే లేదన్నారు అలాగే కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఫిబ్రవరి లో 6 7 8 9 లో జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని రాష్ట్ర మహాసభలు తర్వాత నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్యచరణ సిద్ధం చేసి పోరాడతామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి.వై బాబి ఏఐవైఎఫ్.నాయకులు ఎం వీరబాబు. సూరంపూడి నాని.గోనెల నాగభూషణం చిన్ని అశోక్. ధోనిప్రసాద్.తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎంప్లాయిస్ 6 గంటల తర్వాత వెళ్లిపోండి- ఉద్యోగులకు చంద్రబాబు బంపర్ ఆఫర్....!



కాకినాడ జిల్లా జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 27 :-..

ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు ఇవాళ గుడ్ న్యూస్ చెప్పారు. ముఖ్యంగా పని ఒత్తిడిలో పడి కుటుంబాల్ని నిర్లక్ష్యం చేస్తున్న, ఆరోగ్యం పాడు చేసుకుంటున్న ఉద్యోగులకు చంద్రబాబు చెప్పిన న్యూస్ కచ్చితంగా శుభవార్త కాబోతోంది.


రాష్ట్రంలో ఉద్యోగులు సాయంత్రం ఆరు గంటల తర్వాత ఆఫీసు వదిలి ఇళ్లకు వెళ్లిపోవాలని సీఎం చంద్రబాబు ఇవాళ సలహా ఇచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చంద్రబాబు ఉద్యోగులకు ఈ బంపర్ ఆఫర్ ఇచ్చారు.రాష్ట్రంలో ఉద్యోగులంతా స్మార్ట్ వర్క్ చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల తర్వాత ఆఫీస్‌లో ఉండొద్దని వారికి సూచించారు. అలాగే తాను కూడా 6 గంటలకే సచివాలయం నుంచి వెళ్లిపోతానని వారికి తెలిపారు. ఉద్యోగులు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని వారికి చంద్రబాబు సూచించారు. గతంలో ఎక్కువ గంటలు ఆఫీసుల్లో ఉండి పనిచేసే సంస్కృతి ఉండేదని చంద్రబాబు ఉద్యోగులకు గుర్తుచేశారు.ఇప్పుడు అమల్లోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఇప్పుడు ఉద్యోగులకు ఎక్కువ సమయం ఆఫీసుల్లోనే ఉండి పనిచేయాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. కాబట్టి సాయంత్రం 6 గంటల తర్వాత ఎవరూ ఆఫీసుల్లో ఉండొద్దనేది తన విధానంగా వివరించారు. రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగులతో పాటు ఏ శాఖలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు అయినా ఎక్కువ గంటలు కష్టపడాల్సిన పనిలేదన్నారు. అలాగే స్మార్ట్ వర్క్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూడా ఉద్యోగులకు సూచించారు. గతంలో ఉద్యోగుల వ్యతిరేకిగా పేరు తెచ్చుకుని అధికారం కోల్పోయిన చంద్రబాబు ఈసారి మాత్రం జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాన్వి దేవేంద్రప్ప



ఆదోని నవంబర్ 27 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) విజయవాడ గొల్లపూడి బీసీ భవనం లో కురువ కార్పోరేషన్ చైర్మన్ గా కురువ మాన్వి దేవేంద్రప్ప బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు అసిస్టెంట్ డైరెక్టర్ తనూజ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకరణ కార్యక్రమం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కురువలను గుర్తించి రెండు ఎంపీలు, ఒక ఎమ్మెల్యే, కర్నూల్ కు కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు ఇవ్వడం సంతోషకరంగా ఉందని, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు, బీసీ సంక్షేమ మంత్రి సవిత్రమ్మకు అలాగే తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతలు తనకు ఇవ్వటం హర్షణీయం అని రానున్న రోజుల్లో కార్పోరేషన్ నిధుల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా చేస్తామన్నారు. తన పదవికి న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఉద్యోగులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్ సి సి డే సందర్భంగా జేఎన్టీయూ ప్రాంగణంలో రక్తదానం.....



కాకినాడలోని ఎన్ సి సి హెడ్ క్వార్టర్స్ ఆధ్వర్యంలో....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) నవంబర్ 27 :-

ఎన్ సి సి దినోత్సవాన్ని పురస్కరించుకొని, జేఎన్టీయూ ప్రాంగణంలో ఎన్.సి సి 18 ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడినది,ఈ కార్యక్రమానికి కాకినాడ పలు కాలేజీల ఎన్ సి సి విద్యార్థులు, మరియు జె ఎన్టి యు, విద్యార్థులు రక్తదానం చేశారు, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ రామారావు పేట బ్రాంచ్ నుండి ఆపరేషన్స్ మేనేజర్ చంద్రబాబు, రక్తదానం చేసిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో మేజర్ కే మొహమ్మద్ ఆసిఫ్, సుబేదార్ మేజర్ హేమంత్ కుమార్, సుబేదార్ గురేందర్ సింగ్, సుబేదార్ డి,గణేషన్, హవల్దర్ రఫిక్ జానీ, హవలదర్ సునీల్ కుమార్,జి గోపాల్,హవల్దార్ సురేష బాబూ, హవల్దార్ బికాస్ గురున, ఎన్ సి సి , జె ఎన్ టి యు , విద్యార్థులు, రెడ్ క్రాస్ సంస్థ, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదానం......



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) నవంబర్ 27 :-...

రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చునని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పేదవారికోసంసెలీన్ సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం రమణయ్య పేట శ్రీ కన్వెన్షన్ హాలులో జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన మరియు దూర ప్రాంతాల్లో రక్తం అందుబాటులో ఉండకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు పోతున్నాయని ఈ మహత్తర కార్యక్రమం సెలీన్ సోషల్ వెల్ ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు.

ఈ సమస్యను గుర్తించి, రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనే ప్రతి రక్తదాతకు సెలీన్ సోషల్ వెల్ఫేర్ సంస్థ తరఫున ఒక సంవత్సరం కాలానికి రూ. 1 లక్ష వరకు ప్రమాద బీమా పత్రం అందజేశారు.సంస్థ వ్యవస్థాపకురాలు సెలీన్ మాట్లాడుతూ, "రక్తదానం చేయడం ద్వారా మనం ఒకరికి ప్రాణదాతలుగా మారుతామన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రక్తం అందుబాటులో లేకపోవడం ఎంతో బాధాకరమని అందుకే ఈ శిబిరం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యం" అన్నారు.ప్రజలు ఈ రక్తదానంలో భాగస్వామ్యం కావాలని, రక్తదానం చేసి ప్రాణాలను రక్షించాలని సెలీన్ సోషల్ వెల్ఫేర్ సంస్థ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# దొమ్మేటి వెంకటరెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శనీయులు-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పి.గన్నవరం) నవంబర్ 27, నిజం న్యూస్

ప్రముఖ సంఘ సంస్కర్తలు, కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ఆవిష్కరించారు. బుధవారం పి.గన్నవరం మండలం నరేంద్రపురంలోని బల్లవంతెన దగ్గర ఏర్పాటు చేసిన శెట్టి బలిజ వన సమారాధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శెట్టిబలిజ జాతి కోసం అహర్నిశలు కృషి చేసిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి, అట్టడుగు వర్గాల స్త్రీల అభివృద్ధి, సామాజిక మార్పు కోసం పోరాటం చేసిన జ్యోతిరావు పూలే వంటి మాహనీయుల విగ్రహాలను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతమన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తమ జాతి ప్రజలును సంస్కరించి విద్యావంతులు చేయడానికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలను మంత్రి సుభాష్ కొనియాడారు. స్వాతంత్రానికి ముందే శెట్టిబలిజ సంక్షేమ సంఘం స్థాపించి ఈ సంఘం ద్వారా పాఠశాలలు, గ్రంథాలయాలు, వయోజన విద్య, రాత్రి పాఠశాలలు నెలకొల్పి శెట్టిబలిజ జాతి అభ్యున్నత కోసం కృషి చేశారని కీర్తించారు. స్వాతంత్ర సంగ్రామంలో శెట్టిబలిజలతో ఒక సైన్యం ఏర్పాటు చేసి స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం దేశం పట్ల దొమ్మేటి వెంకటరెడ్డి కున్న చిత్తశుద్ధిని మంత్రి సుభాష్ చాటి చెప్పారు.

# కాకినాడ ఐడీఎల్ డిగ్రీ కాలేజీ తో ఒడిగోస్ ఎం.ఓ.యూ..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) నవంబర్ 27:-...

స్థానిక విద్యుతనగర్ కాకినాడ లోని ఐడీఎల్ డిగ్రీ కాలేజీ లో ఒడిగోస్ ఎం.ఓ.యూ. ఒప్పంద సమేవేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐడీఎల్ డిగ్రీ కాలేజీ కంప్యూటర్ సైన్స్ హెచ్.ఓ.డి. జీవన్ కాంత్ అధ్యక్షత వహించ గా ముఖ్య అతిధులు గా ఐడీఎల్ డిగ్రీ కాలేజీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్స్ రంజిత్, వాసు, వైస్ ప్రిన్సిపాల్ కామరాజు, ఒడిగోస్ మేనేజింగ్ డైరెక్టర్స్ వార వినోద్, వార సత్యనారాయణ పాల్గొని ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సత్యనారాయణ మాట్లాడుతూ ఒడిగోస్ తో ఎం.ఓ.యూ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేసారు. మేనేజింగ్ డైరెక్టర్స్ వార వినోద్, వార సత్యనారాయణ మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక వ్యవస్థలో కంపెనీల యొక్క అవసరానికి తగ్గినట్టుగా విద్యార్థులను తయారుజేస్తున్న ఒడిగోస్ అధికారికింగా ఐడీఎల్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకి ఫుల్ స్టాక్, యూ ఐ, యూ క్స కోర్సెస్ మీద ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు చూపించుటకు గాను ఎం.ఓ.యూ ఒప్పందం కుదుర్చు కోవడం సంతోషం గా ఉందని తెలియజేసారు. ఒడిగోస్ మీద నమక్కం ఉంచి ఎం.ఓ.యూ. చేసిన ఐడీఎల్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్స్ రంజిత్, వాసు, ప్రిన్సిపాల్ డా. సత్యనారాయణ, హెచ్.ఓ.డి. జీవన్ కాంత్ కు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు సరి అయ్యిన పద్దతిలో నేర్చుకుంటే కేవలం 4 నెలలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీస్ లో ప్లేసెమెంట్స్ చూపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒడిగోస్ ఫౌండర్స్ మేరీ జ్యోతి, మేనేజర్స్ శిరీష, లారా, కో-ఆర్డినేటర్స్ మౌలిక, రామ, పద్మ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎం.ఓ.యూ. చేసుకున్న ఒడిగోస్ ని సి.వై.ఫ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా.మూర్తి రాజు ప్రత్యేకముగా అభినందించారు.

## మెమో జారీపై హర్షం



కాకినాడ, నవంబర్ 27 (నిజం ప్రతినిధి):

కమ్యూటేషన్ ఆఫ్ పెన్షన్ (సి.వి.పి) రికవరీ పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్, అకౌంట్స్ అధికారి నుంచి మెమో రావడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.ఎస్.ఎస్.ఎన్.పి శాస్త్రి అన్నారు. బుధవారం ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కాకినాడ శాఖ భవనంలో జిల్లా జిల్లా చెల్లా ఇన్చార్జి అధ్యక్షుడు వెంకటరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ ఉద్యోగి పదవి విరమణ పొందిన వెంటనే వారి బేసిక్ పెన్షన్ నుంచి 40% సొమ్ము అమ్మి, దానిని 15 ఏళ్లు పాటు వాయిదా రూపంలో కట్టడం జరిగేదన్నారు. ఈ కాలపరిమితి 12 ఏళ్లకు తగ్గించాలని ఇటీవల ప్రభుత్వానికి రాష్ట్ర సంఘ తరపున అధ్యక్షుడిగా వినతిపత్రాన్ని అందజేశానన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టండి.:-



ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ .:-

ఆదోని(నవంబర్ :-27:-లినిజం రిపోర్టర్ శంకర్)రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమీక్షలు జరిగిన రోడ్ సేఫ్టీసమావేశంలో తీసుకున్న నిర్ణయాల గురించి ఆరా తీశారు. డివిజన్లో పోలీస్, ఆర్ అండ్ బి, ఆర్టీవో అధికారులు ఉమ్మడిగా కలిసి బ్లాక్ స్పాట్స్, వివిధ సమస్యలు ఉన్న ప్రాంతాలని తనిఖీలు చేసి వాటి సమస్యలను పూర్తి చేయాలన్నారు.లిఈ కార్యక్రమానికి ఆర్టీవో నాగేంద్ర, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిసిర దీప్తి, ఆర్ అండ్ డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డి. ఎం. హెచ్. వో సత్యవతి, డిఎల్పిఓ నూర్జహాన్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కె. ఏ. పాల్ వేసిన కేసు కొట్టేసిన సుప్రీం కోర్టు



జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లాపాడేరు నవంబరు 27:

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు భారత్లో ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ మత ప్రచారకుడు డా. కె. ఏ. పాల్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీకోర్టు ధర్మాసనం ఈనెల 26 వతేదీన కొట్టేసిందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. పిటిషనర్ కె. ఏ. పాల్ తొలుత జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. పరలేలతో కూడిన ధర్మాసనం ముందు బ్యాలెట్ ఓటింగ్ పై పిల్ వేసారని చెప్పారు. రాజకీయ రంగంలో ఎందుకు జోక్యం చేసుకోవాలను కుంటున్నారని జస్టిస్ నాథ్ కె. ఎ.పాల్ను ప్రశ్నించగా ప్రపంచంలో 155 దేశాలలో పర్యటించానని అన్ని చోట్ల బ్యాలెట్ పేపరు విధానం ఉందని పాల్ సమాధాన మిచ్చారు. తనను ఆర్టికల్ 32 కోర్టును ఆశ్రయించడానికి మరియు వాస్తవాలను కోర్టు వారికి సమర్పించడానికి అనుమతి సుందని డాక్టర్ పాల్ తన వాదనను కొనసాగించారు.ప్రపంచం కంటే భారత్ భిన్నంగా ఉండాలని మీరు కోరుకోవడం లేదా అని జస్టిస్ నాథ్ మౌఖికంగా ప్రశ్నించగా అవినీతి ఉంది కాబట్టి అని పాల్ పేర్కొన్నారు. ఈవాదనను తోసిపుచ్చిన జస్టిస్ నాథ్ ఎలాంటి అవినీతి లేదు అవినీతి అని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. తనవద్ద అవినీతి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని డాక్టర్ పాల్ పేర్కొన్నారు. తొమ్మిది వేల కోట్లు, వందల కోట్ల డాలర్లకు పైగా నగదు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం ఈ ఏడాది జూన్ లో ప్రకటించిందని దాని పర్యవసానం ఏమిటని ? ఇప్పటికే గతి ముగ్గురు ఎన్నికల కమిషనర్లను కలిసి ఆధారాలు అందజేసామన్నారు. దీనిపై జస్టిస్ నాథ్ స్పందిస్తూ వ్యవస్థలో రాజకీయ పార్టీలకు ఎలాంటి సమస్యా లేదని మీకే సమస్యగా ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని జస్టిస్ సూచించారు. వాదోప వాదనలు విన్న జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరలే దర్మాసనం డా.కె. పాల్ వేసిన ఫిల్ కొట్టి వేస్తూ తీర్పును వెలువరించారని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు...

# పౌర సరఫరాల స్టాక్ పాయింట్ ను తనిఖీ చేసిన ఆదోని సబ్ కలెక్టర్:-



ఆదోని నవంబర్:- 27(నిజం రిపోర్టర్ శంకర్)ఆదోని పౌర సరఫరాల గోదాం పాయింటను బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్... గౌదాంలో ఉన్న రేషన్ నిల్వ, మరియు రికార్డ్స్, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేసే ప్రక్రియలో ఏటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో తహశీల్దారు శవ రాముడు పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దారు వలి భాష రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి. ఎం. ఎఫ్. ఎం. ఇ పథకంలో కాఫీ ఉపకరాణాలు



ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషక్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబరు 27:

స్వయం సహాయ సంఘాలలో సభ్యులుగా ఉన్న గిరిజన కాఫీ రైతులకు ప్రధాన మంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం (పి. ఎం. ఎఫ. ఎం. ఇ ) లో కాఫీ ఉప కరణాలు మంజూరు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో కాఫీ బోర్డు అధికారులు, ఐటిడి ఏ కాఫీ విభాగం అధికారులు, డి. ఆర్. డి. ఏ, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులకు కాఫీ ప్రొసెసింగ్కు అవసరమైన కల్లాలు, బేబీ పల్పర్లు, అల్యూమినియం నిచ్చెనలు, టార్పాలిన్లు 35 శాతం రాయితీపై లబ్దిదారులకు అందిస్తామన్నారు.కల్లం రూ.55 వేలు, బేబీ పల్పలర్లు రూ.42 వేలు, అల్యూమినియం నిచ్చెన రూ.15 వేలు, టార్పాలిన్ రూ. 5 వేలు రాయితీపై అందిస్తామని చెప్పారు. పథకానికి మొత్తం రూ.1 లక్ష 33 మూడు వేలు వ్యయం అవుతోందన్నారు. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుండి రుణం అందిస్తారని చెప్పారు. పి. ఎం. ఎఫ్. ఎం. ఇ పథకం గురించి మండల స్థాయిలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించి అవగా హన కల్పించాలని సూచించారు. లబ్దిదారులకు రుణాలు అందించడానికి బ్యాంకులు సహాకారం అందించాలని కోరారు. పథకాన్ని పారదర్శకంగా అమలు చేసి లబ్దిదారులకు కాఫీ ఉపకరణాలను అందించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, కాఫీ బోర్డు డి. డి. ఎస్.రమేష్, కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, డి. ఆర్.డి.ఏ.పి.డి. వి.మురళి, యూనియన్ బ్యాంకు మేనేజర్ ఎల్. భాను చందర్, ఫీల్డు అధికారి ఎస్.రఘు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కూలీల పిల్లలకు నైపుణ్య శిక్షణ

సీడాప్ గోడపత్రికను ఆవిష్కరించిన పి.ఓ అభిషేక్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లాపాడేరు నవంబరు 27:

ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పనిని పూర్తి చేసిన కూలీల నిరుద్యోగులైన పిల్లలకు సీడాప్ అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ .పి. ఓ. వి. అభిషేక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో సీడాప్ డిడియు జి.కె. పై ఉన్నత పోగ్రాం గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ఉపాధి హామీ కూలీల పిల్లలకు వివిద నైపుణ్య రంగాలలో శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన వసతి తో కూడిన శిక్షణను అందిస్తారని చెప్పారు.ఎ75 75 శాతం హాజరు ఉన్న అభ్యర్థులకు ఉపకార వేతనం అందించి శిక్షణ అనంతం వివిద కంపెనీలలో ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. అభ్యర్థులు 18 నుండి 35 ఏళ్ల వయస్సు కలిగి పదవ తరగతి ఆపై చదువులు చదివిన అభ్యర్థులు సద్విన యోగం చేసుకోవాలాన్నారు.

ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, డి. ఆర్.డి. ఏ పి.డి వి.మురళి , సీడాప్ జె.డి. ఎం. ఎ.కల్యాణి జగదీశ్వరి, ఉన్నతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలోను వంద ఫారంపాండ్స్ నిర్మాణం




ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబరు 27 :

మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతీ మండలంలో వంద ఫారంఫాండ్స్ నిర్మాణానికి అవసరమై పనులు గుర్తించాలని ఐటిడి ఏ పి . ఓ. వి. అభిషేక్ పేర్కొన్నారు. పనులు వచ్చేనెల 25 నాటికి పూర్తి చేయాలని చెప్పారు. బుధవారం ఎ ద్వమా ఆధ్వర్యంలో స్థానిక కాఫీ హౌస్లో ఎంజి ఎన్ ఆర్ జి ఎస్ పథకం క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు నిర్వహణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంతగానో దోహద పడుతుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేయడానికి అవసరమైన పనులు గుర్తించాలని చెప్పారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతీఒక్కరికి పనులు కల్పించాలని సూచించారు.ఎగ్రామీణ ప్రజలకు ఉపాధిపొందడానికి జాబ్ కార్డులు ఉపయోగ పడతాయన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు . క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ పనులపై ఎన్ ఆర్ ఇ జి ఎస్ సిబ్బందికి అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్వా మా పి.డి. విద్యాసాగర్ ఇంనీరింగ్ కన్సల్టెంట్లు, ప్లాంటేషన్ సూపర్వైజర్లు, సాంకేతిక సహాయకులు, ద్వమా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ యాంకరేజి పోర్ట్ ద్వారా పీడిఎస్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలి పోకుండా నిరోధించేందుకు పటిష్టమైన నిఘా


**నిశితమైన తనిఖీ వ్యవస్థలను ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.....**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) నవంబర్ 27 :-...

కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు పీడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో బుధవారం యాంకరేజి పోర్ట్ లో స్టేల్లా ఎల్ నౌకలో లోడింగ్ జరుగుతున్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నికల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి తీరంలోని రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి సముద్రంలో లంగరు వేసిన ఈ షిప్పు వద్దకు చేరుకుని తనిఖీలు చేశారు. నౌకలో అప్పటికే లోడ్ చేసిన బియ్యం నమూనాలను సేకరించి, సిబ్బందిని లోడ్ చేస్తున్న బియ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన యాంకరేజ్ పోర్టుకు చేరుకుని తనిఖీ వివరాలను మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారంతో రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నాల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి సముద్రంలో బియ్యం లోడింగ్ జరుగుతున్న స్టేల్లా ఎల్ షిప్పును ఆకస్మికంగా తనిఖీ చేసి నమూనాలు సేకరించడం జరిగిందన్నారు. నౌక లోని 5 హేచస్ లో 52 వేల టన్నుల లోడింగ్ సామర్థ్యంగాను, 38 వేల టన్నులు అప్పటికే లోడింగ్ జరిగిందన్నారు. దీనిలో బాయిల్స్ రైస్ తో పాటు, 640 టన్నులు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించమన్నారు. ఈ 640 టన్నుల బియ్యం కూడా గతంలో ప్రభుత్వం సీజ్ చేసి, బ్యాంక్ గ్యారంటీలు తీసుకుని రిలీజ్ చేసిన స్టాక్ గా గుర్తించినట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కాకినాడ పోర్ట్ నుండి పీడిఎస్ బియ్యం అక్రమ తరలింపు నిరోధానికి నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసామని, అనుమానిత కార్యకలాపాలపై తనిఖీలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, పోర్టు సీఐ పీ.సునీల్ కుమార్, ఏపీ ఎస్పీఎఫ్ అధికారి ఓ.శ్రీధర్, పోర్టు కన్జర్వేటర్ వీరబాబు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీల పక్షాన ఆ ఒక్కడేనా,మిగతావారు ఎక్కడ?:ఆదివాసీ పార్టీ




నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండల ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 27

ఆదివాసీల పక్షాన ఆ ఒక్కడు పాలకుల్ని నిలదీస్తుంటే,మిగతా ఆదివాసీ ఎంపీలు ఎక్కడని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ప్రశ్నించారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత్ ఆదివాసీ పార్టీ ఎంపీ రాజ్ కుమార్ రోత్ పార్లమెంటులో ఆవరణలో ప్లే కార్డులు ప్రదర్శించారు.నేడు దేశంలో 75వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నప్పటికి ఆదివాసీ ప్రాంతాలలో హక్కులు,చట్టాలు పరిరక్షణ కోసం రాజ్యాంగంలో ఉన్న 5వ షెడ్యూల్డ్ ను క్షేత్ర స్థాయిలో అమలు చేయలేకపోవడం ఆందోళన కలిగిస్తోందినని,జనగణన చేయాలని,5 వ షెడ్యూల్డ్ ని అమలు చేయాలని ప్లే కార్డులతో పార్లమెంట్ ఆవరణలో డిమాండ్ చేస్తుంటే మిగతా ఆదివాసి ఎంపీలు మాట వరసకైనా మాట్లాడకపోవడం దురదృష్టకరమని,ఇప్పటికైనా ఆదివాసీలు అర్థం చేసుకోవాలని,ఆదివాసీల సొంత పార్టీ,ఆదివాసీల రక్తంతో, ఆదివాసీల చెమటచుక్కల కష్టంతో ఏర్పడిన పార్టీ ఆదివాసీ పార్టీ,కనుకనే ఆదివాసీల పక్షాన ఉంటుందని,మిగతా పార్టీలు తమ డబ్బులతో ఎంపీ, ఎమ్మెల్యేలను కొనుక్కొన్నాయి కనుక ఆ పార్టీలు చెప్పినట్లు వినాల్సిందేనని,ఆ పార్టీల చేతిలో కీలుబొమ్మలుగా ఉండాల్సిందేనని,పాడేరు,అరకు ఎమ్మెల్యేలు ఆదివాసీల పక్షాన చాల కమిట్ మెంట్ ఉన్న వారే కానీ వైయస్ జగన్మోహన్ రెడ్డి శాసనసభకు వెళ్ళవద్దంటే వెళ్లలేదు,ఆదివాసీలకు కావాల్సినవి అడగలేదు, అలాగే అధికార పార్టీ వారు ఇచ్చిన హామీని అమలు చేయండని కోరలేకపోతున్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలిపోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు

కాకినాడ, నవంబర్ 27 (నిజం ప్రతినిధి):

కాకినాడ యాంకరేజి పోర్ట్ ద్వారా పీడిఎస్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలి పోకుండా నిరోధించేందుకు పటిష్టమైన నిఘా, నిశితమైన తనిఖీ వ్యవస్థలను ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు పీడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో బుధవారం యాంకరేజి పోర్ట్ లో స్టేల్లా ఎల్ నౌకలో లోడింగ్ జరుగుతున్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నికల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి తీరంలోని రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి సముద్రంలో లంగరు వేసిన ఈ షిప్పు వద్దకు చేరుకుని తనిఖీలు చేశారు. నౌకలో అప్పటికే లోడ్ చేసిన బియ్యం నమూనాలను సేకరించి, సిబ్బందిని లోడ్ చేస్తున్న బియ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన యాంకరేజ్ పోర్టుకు చేరుకుని తనిఖీ వివరాలను మీడియా ప్రతినిధులకు తెలియజేశారు.

## ఘనంగా కొనసాగుతున్న సైన్స్ ఫేర్...

### - ఆకట్టుకున్న ఐఆర్ బేస్డ్ ట్రాఫిక్ డెన్సిటీ సిగ్నల్ అడ్జస్ట్మెంట్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 27(నిజం న్యూస్ ) నర్సంపేట మండలంలోని శివాని గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ జిల్లా వ్యాప్తంగా 13 మండలాల్లో ఉన్న పాఠశాలలు ఇందులో పాల్గొన్నారు. శాస్త్రపరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సాహించేలా చేపడుతున్న ఈ కార్యక్రమం పట్ల సందర్శకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### ఆకట్టుకున్న ఐఆర్ బేస్డ్ ట్రాఫిక్ డెన్సిటీ సిగ్నల్ అడ్జస్ట్మెంట్ ...

మనం నిత్యం ఎదుర్కొనే సమస్యల్లో ట్రాఫిక్ ఒకటి. పనుల నిమిత్తం బయటికి వెళ్లే జనాభా ఎక్కువ అవుతుండటంతో రోడ్లపై విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోంది. ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు లాంటి సిటీల్లో ఈ సమస్య నానాటికి పెరుగుతుండటం చూస్తుంటాం. ఈ సమస్యకు చెక్ పెట్టేలా బొల్లికుంట ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కృష్ణ గైడెన్స్ తో విద్యార్థిని నైసిక ప్రాజెక్ట్ ని వివరించారు. ట్రాఫిక్ డెన్సిటీని బట్టి ఎక్కువ ట్రాఫిక్ ఉంటే ఎక్కువ టైం ఉపయోగించడం, తక్కువ ట్రాఫిక్ ఉంటే తక్కువ టైం ఉపయోగించే విధంగా ప్రాజెక్ట్ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడున్న విధానంలో ఎక్కువ ట్రాఫిక్ ఉన్నా అదే టైము, తక్కువ ట్రాఫిక్ ఉన్నా అదే టైం ఉంటున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల తక్కువ ట్రాఫిక్కు ఉన్నప్పుడు తక్కువ టైం ఇవ్వడం, ఎక్కువ ట్రాఫిక్ ఉన్నప్పుడు ఎక్కువ టైం ఇవ్వడం వల్ల టైం ఆదా అవుతుందని తెలిపారు. ట్రాఫిక్ డెన్సిటీని తగ్గించడం వల్ల ప్రయాణీకులకు ఉపయోగకరంగా ఉండటమే కాకుండా ట్రాఫిక్ సిబ్బందికి సైతం సులభతరంగా ఉంటుందన్నారు. రవాణా వ్యవస్థ, వ్యవసాయం, ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అవసరాలను సులభతరంగా తీర్చుకొనేందుకు పరిశోధనలు ఉపయోగపడతాయని ప్రాజెక్ట్ గైడ్ టీచర్ సీహెచ్ కృష్ణ వివరించారు.

## ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల్ అధ్యక్షుడిగా దారం నరేష్

గూడూరు ప్రతినిధి నవంబర్ 27 (నిజం చెబుతాం) గూడూరు మండల నూతన కమిటీ ఎన్నిజిల్లాలోని గూడూరు మండలం వట్టివాగు సమ్మక్క సారాలమ్మ గద్దెల వద్ద జరిగిన ఆదివాసి సంక్షేమ పరిషత్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు తాటి సుధాకర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశనికి ఆదివాసి సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దనసరి రాజేష్ హాజరై మాట్లాడుతూ మండలంలోని ఆదివాసీ గ్రామాల అభివృద్ధి జరగాలంటే ఆదివాసీ చట్టాలు పటిష్టంగా అమలు జరగాలి ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఏజెన్సీ చట్టాలు అమలు జరగలేదంటే అది అధికారుల నిర్లక్ష్యం చేయాడం గూడూరు మండలంలోని ఆదివాసి గ్రామాలల్లో ఉన్న సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధులు ఆదివాసీ చట్టాలను కాపాడాలని వారు అన్నారు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ గూడూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది మండల అధ్యక్షులుగా దారం నరేష్, ప్రధాన కార్యదర్శి సోలం ప్రవీణ్, ఉపాధ్యక్షులు: వాసం భద్రయ్య, దనసరి సారయ్య, పెనక వెంకటేష్,కార్యదర్శి: తూర్ప సుధాకర్, బంగారి సుదర్శన్, వట్టం నవీన్, జాయింట్ సెక్రటరీ: ఈసం యాకయ్య,కమిటీ సభ్యులు: ఈసం సుధాకర్, ఈసం వీరన్న, కొట్టెం రాజేష్ లను గూడూరు మండల కమిటీగా ఎన్నుకోవడం జరిగినది. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి హక్కులు చట్టాలను కాపాడుకొనుటకై కొమురం భీం ఆశయాలతో ఉద్యమించాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పూనెం జనార్ధన్, దారం సాంబరాజ్, పెనక నాగయ్య, తాటి ప్రవీణ్, ఈక అశోక్, సిద్దబోయిన ఉపేందర్, కోరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో డిసెంబర్ 1న బీసీల రౌండ్ టేబుల్ సమావేశం



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 27: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 1 తేదీన ఆదివారం నాడు జరిగే బీసీల రౌండ్ టేబుల్ సమావేశం కొరకు సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమావేశంలో జిల్లా యొక్క బీసీ ముఖ్య నాయకులు , సంఘాల నాయకులు, కుల నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశం నుండి దిశా నిర్దేశం చేసుకున్నారు. బీసీల యొక్క రాజ్యాధికారమే లక్ష్యంగా సమావేశం నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించడం కోసం , ఈ డబ్ల్యూ ఎస్ రద్దు చేయడం కొరకు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాగా, బీసీ అట్రాసిటీ రావాలని, మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో పాటు బిసి ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడడం కొరకు, వారి హక్కుల సాధన కోసం ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 1 జరగబోయే సమావేశంలో మేధావులు, కవులు, ప్రొఫెసర్లు, విద్యావంతులు, ఉద్యమకారులు, ప్రతి కుల సంఘం నాయకులు పాల్గొనాలని, అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీల బీసీల నాయకులు ఏకం కావాలని, ఈ సభ వేదిక నుండి పిలుపునిచ్చారు. డిసెంబర్ 1 తారీకున జరిగే సభకు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ సన్నాహక సమావేశంలో పాల్గొన్న బిసి నాయకులు దాసరి కిరణ్, జోగా బుచ్చయ్య, పైడిపల్లి రమేష్, బర్ల.గట్టయ్య, విజయగిరి సమ్మయ్య, శేఖర్ నాని,కోలిపాక నర్సింగరావు, పంతకాని శ్రీనివాస్, క్యాతం మహేందర్, బండి రాజు, గువ్వల శంకర్ ,చిలుక సమ్మయ్య, శ్యామల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఆర్.సి కార్యాలయంలో వ్యాసరచన పోటీలు మండలవిద్యాశాఖాధికారి బైరిసరళ



చెన్నారావు పేట్ రిపోర్టర్ నవంబర్ 27(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండలం లోని ఎం.ఆర్.సి.కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా ఎం.ఆర్.సి. కార్యాలయంలో పునరుత్పాదక శక్తి వనరులు అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన పోటీలను మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షల్లో పాల్గొనాలని తెలిపారు. ఈరోజు జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రధమ బహుమతి కె.జి.బి.వి పాఠశాల నుండి డి.స్వాతి,ద్వితీయ బహుమతి ఉప్పరపెల్లి హైస్కూల్ నుండి ఏ.సాత్విక మరియు తృతీయ బహుమతి కె.జి.బి.వి.పాఠశాల నుండి బి.స్రవంతి గెలుపొందారు. ఇట్టి విద్యార్థులు 29 నవంబర్ రోజున శంభునిపేట హైస్కూల్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని ఎం.ఈ.ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలేపల్లి రవి, వెంకటేశ్వర రావు,రామకృష్ణ, యశోద మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది స్వప్న ,సీఆర్పీ లు సంపత్,స్వామి మరియు బాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం...

రామగుండం నవంబర్ 27 (నిజం చెపుతాం) సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది అవసరం మేరకు మాత్రమే సెల్ ఫోన్ ఉపయోగించాలిరామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెంటిల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల రామగుండం లో విద్యార్థులకు,ఎస్ సంధ్య రాణి ఆధ్వర్యంలో.. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ,ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తుల, ఫోన్ కాల్స్,మాటలు నమ్మవద్దు,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు.ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని,అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం, కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా.. స్థానిక పోలీస్ కు ఫోన్ చేసి, సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు.పాఠశాలకు వెళ్లే రహదారి బాగా లేదని పాఠశాలకు చేరుకోవడంలో అసౌకర్యం, ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు ఈ సందర్భంగా ఎస్ఐకి,తెలిపారు.వెంటనే ఎస్ఐ సంధ్య స్పందించి స్థానికుల సహకారంతో రోడ్డుపై ఉన్న గుంతలను మొరం మట్టి,కంకరతో పూడ్చి విద్యార్థులకు, స్థానికులకు రోడ్డు సౌకర్యం కల్పించారు.









# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

### -తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరు నవంబర్27 (నిజం చెప్పుతాం)రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి లతో కలిసి తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య ,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి కంచర్ల, వెంకటాచారి,సంధ్యారాణి, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, నరసింహారెడ్డి,నలుగురి రామలింగం, వెంకట్ రెడ్డి, సాగర్, ఏపిఎం సంజీవరావు,ఏఈఓ ఆమని, సొసైటీ డైరెక్టర్ పాపిరెడ్డి,ఎఫ్ఈసి చైర్ పర్సన్ లక్ష్మి, ఐకెపి సీఈవో విక్రమ్, సిసి



వెంకటయ్య, నోడల్ ఆఫీసర్ ఆనంద్ బాబు,వెలుగు సంతోష్, సెంటర్ ఇంచార్జ్ లు అనిల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల లోటు -సమాజానికి చేటు...

### - జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27, ( నిజం న్యూస్)సమాజంలో స్త్రీ - పురుషులు ఇరువురు సమానమే అని స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదని నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ అన్నారు.శ్రీ చైతన్య పారా మెడికల్ వొకేషనల్ కాలేజీ మహబూబాద్ నందు పి.సి.పి.యన్.డి.టి చట్టం పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమము లో ఆయన మాట్లాడుతూ, ఈనాడు అన్ని రంగాలలో స్త్రీలు, పురుషులతో పోటీ పడుతున్నారని అయినా మన సమాజంలో ఆడ శిశువులపట్ల అనాదరణ ఇంకా తగ్గలేదని పుట్టబోయేది ఆడ శిశువని తెలియగానే కొన్ని సందర్భాలలో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సహజంగానే స్త్రీలకి వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ. చాలా దేశాలలో బాలికలు - స్త్రీల సంఖ్య బాలురు -పురుషుల సంఖ్య కన్నా ఎక్కువగా ఉందని. మన దేశంలో ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రమే స్త్రీల సంఖ్య పురుషుల కంటే అధికంగా ఉందని. అక్కడ దాదాపు సంపూర్ణ అక్షరాస్యత, సమాజంలో స్త్రీకి గౌరవముండటం కారణం కావచ్చును మన దేశంలోని యితర రాష్ట్రాలలో మాత్రము స్త్రీల సంఖ్య పురుషుల సంఖ్య కంటే తక్కువ అన్నారు. దీనికి తోడు 'స్త్రీ భ్రూణ హత్యలు' అంటే పుట్టబోయేది ఆడ శిశువని తెలుసుకొని గర్భస్రావం చేయించుకోవటం ద్వారా హత్య చేయటము చాలా విచారించవలసిన విషయం అని ఆధునిక వైద్య శాస్త్రంలో సాధించిన ప్రగతి వలన గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిని పరీక్షించేందుకు అనేక ఆధునిక వైద్య పరికరాలు, సౌకర్యాలు, ప్రక్రియలు, పరీక్షలు చౌకగా అందుబాటులో ఉన్నాయని ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. కానీ కొన్ని సాంఘిక కట్టుబాట్లు, దురాచారాలవల్ల ఆడపిల్లకి జన్మనిచ్చేందుకు వెనుకాడే తల్లిదండ్రులు, సంబంధీకులు, వారి బలహీనతలని స్వలాభానికి వాడుకొనే స్వార్థపర సంస్థలు, వ్యక్తులు ఈ సౌకర్యాలని దుర్వినియోగ పరుస్తున్నాయి. దీనిని అరికట్టాలనే సదుద్దేశంతో భారత ప్రభుత్వం వారు ఒక చట్టాన్ని అమలులోనికి తెచ్చినారన్నారు. 'గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేద) చట్టం, 1994 అంటే ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్ ప్రోహిబిషన్ ఆక్ట్, 1994 రూపొందించారని తెల్పుతూ ఈ చట్టం ప్రకారం ఎవరైనా ఉద్దేశ పూర్వకముగా అతిక్రమించిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు.చైతన్య పారా మెడికల్ కళాశాల చైర్మన్ మొజెస్ మాట్లాడుతూ, తమ కళాశాల లో చదువుతున్న పారా మెడికల్ విద్యార్థులు రాబోయే కాలంలో వారి వారి పని ప్రదేశము



లో చట్టము అతిక్రమించినట్లు గుర్తిస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు వెంకటేశ్వర్ రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుమల దాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామక్రిష్ణ, పారా మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి...

### - ఆశ్రమ పాటశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులకు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.
### - ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందించాలి.
### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27,( నిజం న్యూస్) ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారంకొత్తగూడమండలం పోగుల్లపల్లి, ఓటాయి, రేన్యాతండ, సాయిరెడ్డిపల్లి, గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగాకుండా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చుర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించినిత్యంపర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కొత్తగూడ మండలంలోని సాయి రెడ్డీ పల్లి, గంగారం మండల ఆశ్రమ పాటశాల, కస్తూరిభా గాందీ బాలికా విద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగాతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి



తెలుసుకున్నారు. గంగారం పి.హెచ్.సి ని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఆదేశించారు.

# వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలి...

### బిపెరిగిన ఆయిల్ పామ్ గెలల ధరలు ఆయిల్ పామ్ గెలలు ఒక టన్నుకు రూ.19,144/-

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27, (నిజం న్యూస్) జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న సాగు లో వున్న ఆయిల్ పామ్, మిరప, బంతి, చామంతి, మామిడి, కూరగాయ తోటలనుకాంపల్లి,ఉప్పరిగూడెం, మోదుగులగూడెం, నేరడ, జంగిలిగొండ, తదితర గ్రామాలను బుధవారం సందర్శించి పంటలలో తీసుకోవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. నేరడలో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం ధ్యానం కొనుగోలు చేయాలని తెలిపారు.ఉద్యాన పంటల సాగు లాభదాయకం - పంట మార్పిడి తో అధిక ఆదాయం- పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగు : మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ క్షేత్ర సందర్శనలో రైతులు ప్రభాకర్ రెడ్డి, ఎన్. రంజిత్ రెడ్డి, కళ్యాణ్, చందు, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్, డి. రాజా



కిషోర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్, బి.నాగరాజు, బిందు సేద్య అధికారులు, జి. శరత్, ఎం. అశోక్, డి. అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య గురుకులం ను పట్టించుకోని అధికారులు



గూడూరు ప్రతినిధి నవంబర్ 27 నిజం చెబుతాం గూడూరు మండలం..గూడూరు పట్టణ కేంద్రాల్లో నూతనంగా నిర్మిస్తున్న ఏకలవ్య గురుకుల పాఠశాలను పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే %ఒ% జిల్లా కలెక్టర్ %ఒ% ప్రభుత్వ గా అధికారులు.. భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నటువంటి ఏకలవ్య గురుకుల పాఠశాల నేటి వరకు కూడా భవన పనులు ప్రారంభించకపోవడం బాధాకరం.. నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారా 35,24,96,031/- కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయిన భవన స్థల వివాదంతో పనులు ఆగిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు ... ఎన్నిసార్లు ఎమ్మెల్యే %ఒ% కలెక్టర్ , ఉన్నతాధికారులకు గాని విన్నవించుకున్న కనీసం పట్టించుకోనటువంటి పరిస్థితి.. ఇటు భూవివాదంతో రైతులు..... అటు భవిష్యత్తు కోసం విద్యార్థులు... ఆందోళన చెందుతున్నారు. భవన పనులు ప్రారంభం 29/01/2024 నా చేపట్టిన పనులు ఈరోజు వరకు పునాది స్థాయిలో నిలిచిపోవడం జరిగిందిప్రభుత్వం స్పందించి స్థల వివాదంలో ఉన్న రైతులను పిలిచి వారి సమస్య పరిష్కరించి భవన నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తరగతి గదులు మరియు వసతులు సరిగ్గా లేక కాంట్రాక్టు బిల్డింగ్ లో విద్యను అందించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని వారి భవిష్యత్తు కూడా ఆందోళనకరంగా మారిందని... ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఈ సమస్యను త్వరగా తీర్చే విద్యా సంవత్సరాల నాటికైనా నూతన భవనంలో విద్య అందించే దిశగా చొరవ చూపాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని డిమాండ్ చేశారు...

# రైతులు వరి ధాన్యాన్ని కాపాడుకోవాలి- ఎస్ఐ రాము



రేవల్లి మండల రిపోర్టర్ 27 (నిజం చెబుతాం) వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఆరబెట్టిన రైతులు రాత్రి పూట అక్కడే కాపలాగా పాడుకోవాలికాపలాగా లేని వరి దాన్యం కుప్పల నుంచి దాన్యం, పాలితిన్ కవర్లు దొంగిలించబడే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి లారీ నింపే వరకూ రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్త వ్యక్తులు గుర్తు తెలియని వ్యక్తులు దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరని రేవల్లి మండల ఎస్ఐ రాము రైతులకు సూచించారు

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## - యగిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27 (నిజం చెపుతాం) మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర కళాశాల వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వండి పెట్టే కూరగాయలు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు వండిపెట్టిన ఆహార పదార్థాలను మెస్ కమిటీ సభ్యులు భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని నాణ్యత విషయంలో రాజి పడద్దన్నారు. బియ్యం కానీ కూరగాయలు గాని బాగో లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి వేడి భోజనం పెట్టాలని విద్యార్థులు ప్లేట్లు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది వసతి గృహ సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్ నిర్వాణ కచ్చితంగా పాటించాలని లేనిచో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు భోజనం వాడేటప్పుడు ఫిల్టర్ నీళ్లు వాడాలని తాగడానికి కూడా ఫిల్టర్లు నీళ్లనే ఉపయోగించాలని వసతి గృహ సంక్షేమ అధికారిని ఆదేశించారు విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో తేడా వస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం. నరసింహ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



## - అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27 (నిజం చెపుతాం)కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.బుధవారం ఏదుల మండల పరిధిలోని చెన్నారం లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

# పురుగుల మందు డబ్బాతో "అశోక్ లేలాండ్" ట్రాలీ షో రూమ్ ముందు భాధితుల ఆందోళన...

**- ఆరు నెలల క్రితం కేంద్రం లోని అశోక లేలాండ్ కంపెనీ షోరూమ్ నందు "బడా దోస్త్" ట్రాలీ వెహికల్ కొనుగోలు చేశాము.**

**- కొద్ది రోజులు సక్రమంగా నడిచిన వాహనం గత రెండు నెలల నుండి మోరాయించడం మొదలుపెట్టింది.**

**- అశోక్ లేలాండ్ షోరూం నిర్వాహకులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోకపోవడం వలన ఈరోజు పురుగుల మందు డబ్బాతో షోరూం ముందు బయటాయించడం జరిగింది.**

**- మాకు మోరాయించే ఇంజన్ కాకుండా, కొత్త ఇంజన్, గేర్ బాక్స్ ఇవ్వాలని తమ డిమాండ్ ను తెలిపారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27,( నిజం న్యూస్). గత ఆరు నెలల క్రితం మహబూబాబాద్ పట్టణంలోని అశోక్ లేలాండ్ షోరూం లో" బడా దోస్త్" ట్రాలీ వెహికల్ ను కొనుగోలు చేయడం జరిగిందని తేజావత్ జ్యోతి తెలిపారు. కానీ గత రెండు నెలల నుండి ట్రాలీ వెహికల్ ఇంజన్ మోరారించడంమొదలుపెట్టింది. ఈ విషయాన్ని సంబంధిత అశోక లేలాండ్ యజమాని దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడంతో విసుకు చెందిన వాహనం కొనుగోలు వేసిన వాహనదారులు పెట్రోల్ బాటిల్లు, పురుగుల మందు డబ్బాలతో షోరూం ముందు ధర్నాలు నిర్వహించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్న ఈ విషయం. వివరాల్లోకి వెళితే. మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం ఉప్పరిగూడ గ్రామ శివారు గోపతాండకు చెందిన తేజావత్ రవి తన భార్య అయిన జ్యోతి పేరుమీద గత ఆరు నెలల క్రితం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని " అశోక్ లేలాండ్ " కంపెనీ షోరూమ్ నందు " బడా దోస్త్ " ట్రాలీ వెహికల్ ను 13 లక్షలతో చేశారు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన నాటినుండి కొన్ని రోజుల పాటు సక్రమంగా నడిచిన వాహనం గత రెండు నెలల నుండి మొరాయించడం మొదలుపెట్టిందని,అనేక మార్లు వాహనాన్ని రిపేరు చేసినప్పటికీ వాహన మురాయింపు సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయని బాధితులు



తెలిపారు. వాహనాన్ని రిపేరు చేయాలంటూ ఎన్నిసార్లు షోరూమ్ కు వెళ్లిన అక్కడి నిర్వాహకులు పట్టించుకోవడంలేదని, రేపు చేస్తా మాకు చేస్తాం అంటూ కాలాన్ని నెట్టుకు వస్తున్నారని, కనీసం పట్టింపు కూడా లేకుండా షోరూం నిర్వాహకులు వ్యవహరిస్తున్నారని బాధితులు అన్నారు. అట్టి వాహనం మీదనే తమ జీవనాధారం సాగుతుందని,వాహనాన్ని రిపేరు చేయకపోవడంతో వెహికల్ నడవక గత రెండు నెలల నుంచి వాహన కిస్తీలు కూడా కట్టడం లేదని తెలియజేశారు. బుధవారం నాడు వాహన రిపేరు గురించి షోరూం కు వెళ్లగా అక్కడ ఎవరు స్పందించకపోవడంతో విసుకగు చెందిన బాధితులు షో రూమ్ షెటర్ కు తాళం వేసి షోరూమ్ ముందు బైటాయించి ఆందోళన నిర్వహించారు.

# జాతీయస్థాయి కరాటే పోటీలో సెయింట్ మేరీ హై స్కూల్ విద్యార్థులు

మిడ్జిల్ మండలం రిపోర్టర్ 27 (నిజం చెపుతాం) ఛాంపియన్షిప్ పథకాలు సాధించిన విద్యార్థులని అభినందించిన స్కూల్ యాజమాన్యం ఈనెల 24వ తేదీ నాడు మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీలోని చంద్ర గార్డెన్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జీకే మాస్టర్ షో టో కాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల జిల్లాల నుండి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీలకు మన మిడ్జిల్ కి చెందిన సెయింట్ మేరీ హై స్కూల్ కి చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రథమ ఘనపరిచి బంగారు వెండి పథకాలు సాధించడమే కాకుండా గ్రాండ్ ఛాంపియన్ సాధించడం చాలా గర్వకారణమని సీనియర్ కరాటే మాస్టర్ మొహమ్మద్ గౌస్ గారు తెలిపారు ఈ విద్యార్థులను ఈరోజు సెయింట్ మేరీ స్కూల్లో ప్రత్యేకంగా యాజమాన్యం వారికి పథకాలు సర్టిఫికెట్లు అందిస్తూ వారికి శు భాకాంక్షలు తెలపడం జరిగింది వీరిలో కటాస్ విభాగంలో నిల్వ నాయక్ ఆలీషా ఉమేర్ బంగారు పతకాలు అంజి సనా వెండి పతకం మాళవితా నేహా కాంస్య మెడల్ వీరితోపాటు అండర్ 12 ఇయర్స్ కతాస్ భాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించిన అఖిల్ సాధించారు ఈ విద్యార్థులందరూ సెయింట్ మేరీ హై స్కూల్ మిడ్జిల్లో చదువుతూ కరాటే శిక్షణ తీసుకున్నారుసాధించిన విద్యార్థులకు స్కూలు ఆవరణలో బహుమతులు అందించిన సెయింట్ మేరీ హై స్కూల్ కరస్పాండెంట్




ఎం ప్రయిల్ జోసెఫ్ డైరెక్టర్ షి నా ప్రిన్సిపల్ లింగం రవికుమార్ సజేష్ శ్రీను దుర్గాభవాని హేమలత ప్రవీణ్ లో విద్యార్థులను అభినందిస్తూ సార్ మాట్లాడుతూ మన స్కూల్ విద్యార్థులు ఈ పథకాలు సాధించడం చాలా గర్వకారణం అని భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలలో రకాలు సాధించి మన స్కూల్ కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు వాకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వీరిని శిక్షణ ఇచ్చినటువంటి సీనియర్ కరాటే మాస్టర్ మహమ్మద్ గౌస్ గారిని వారు అభినందించడం జరిగింది

# మహిళా సాధికారతయే జాతి సాధికారత...

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 27 (నిజం చెపుతాం)మహిళలు అన్నీ రంగాలలో ఎదుగాలివిద్యార్థులు ఉన్నత లక్ష్యాల పై దృష్టి సారించాలి.ఆడపిల్లలపై చిన్న చూపువద్దు అడ్డంకులను, కష్టాలను అసమానతలను ఆదిగమిస్తూ ముందుకు సాగాలి.విద్యార్థినిలు ఉపాధ్యాయుల సూచనలూ పాటిస్తూ ఉన్నత లక్ష్యాల పై దృష్టి పెట్టాలని, ఏలాంటి ఆకర్షణలకు గురి కావద్దని, ఏలాంటి వేదింపులకు నిరాదరణకు గురైన బాధిత మహిళలు, బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేధింపుల నుండి బయట పడాలని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు .బుధవారం రోజు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ఏర్పాటు చేసిన చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని అన్ని శాఖల అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... మహిళలు అన్నీ రంగాలలో ఎదుగుతున్నారని, ఆడపిల్ల అనగానే చిన్న చూపు చూడకుండా తల్లిదండ్రులు ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా స్వేచ్ఛను ఇవ్వాలని, మగ పిల్లలతో సమానంగా చదివించాలని, అప్పుడే ఆడపిల్లలు మగ పిల్లలతో సమానంగా అన్నీ రంగాలలో దూసుకెలతారని అన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళల పురోగతి కూడా ఎంతో ప్రాధాన్యం వహిస్తున్నదని, ఒక మహిళా చదువుకొని వుంటే ఆమె తన పిల్లలకు సమాజం పట్ల అవగాహనే కల్పించే అవకాశం వుంటుంది కాబట్టి ఆడపిల్లలను చదివించాలని, ఎప్పటికప్పుడు తమ పిల్లలకు సమాజంలో జరుగుతున్న మంచి చెడుపై అవగాహన కల్పిస్తూ వుండాలని అన్నారు. ఒక ఆపదకర పరిస్థితి వస్తే వాటిని ఏవిధంగా ఎదురుకోవాలని, వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అనే వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. కుటుంబ ఆర్థిక భారాలను సైతం నేడు స్త్రీ శక్తి లాగుతోందని, ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోందని. మేము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారని అడ్డంకులను, కష్టాలను, అసమానతలను ఆదిగమిస్తూ ముందుకు సాగాలని మహిళా సాధికారత యే జాతి సాధికారత అని కుటుంబానికి, సమాజానికి, దేశాభివృద్ధికి మహిళల సేవా, త్యాగం, కృషి చాలా అవసరమని అయన అన్నారు. విద్యార్థినిలు ఏలాంటి వేదింపులకు గురైన వెంటనే డయల్ -100 ల పోన్ చేసి సమచారం అందించాలని వేధింపుల నుండి బయట పడాలని, బాదితుల వివరాలు గోప్యంగా ఉంచబడుతయని వారు



తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య,జిల్లా మెడికల్ అధికారి,డా, శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి,సురేష్ కుమార్,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి,రాంబాబు,రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్, చెన్నామ్మ తామస్,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,సరస్వతి, డి ఆర్ డి ఏ, ప్రభాకర్, సఖి సిఏ. కవిత, భరోస శిరీష,సౌజన్య, వనజ, విజయ్ కుమార్,విష్ణు, పాఠశాల విద్యార్థినిలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న బీసీ కులవృత్తుల సంక్షేమంకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి

## - పోలాస నరేందర్,మాజీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం.

వేములవాడ నవంబర్ 27 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పది జిల్లాలలో నిర్వహించిన బీసీ కమీషన్ బహిరంగ విచారణలో బీసీ ల స్థితి గతుల గురించి రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాలలో బహిరంగ విచారణ చేపట్టడం జరిగింది.బీసీ కమీషన్ చేపట్టిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాలు వారి వృత్తులలో ఏర్పడుచున్న ఇబ్బందుల గురించి మరియు ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా,విద్య పరంగా,ఉపాధి పరంగా ఎదుర్కొంటున్న రకరకాల ఇబ్బందులను బీసీ సంఘాల ద్వార రాష్ట్ర బీసీ కమీషన్ చెర్మెన్ గోపిశెట్టి నిరంజన్ కి పలు వినతి పత్రాలు సమర్పించినారు.ఉమ్మడి జిల్లా కేంద్రాలలో నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ బీసీ కుల సంఘాల నేతల ద్వార వచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కమీషన్ నివేదిక సమర్పించనున్నట్లుగా దిన పత్రికల ద్వార తెలిసింది.బీసీ కమీషన్ తరుపున ప్రభుత్వానికి నివేధించనున్న ప్రతిపాదనలో ,పూర్వం నుండి వస్తున్న బీసీ కులవృత్తులు అంతరించిపోకుండ ,బీసీ కులవృత్తుల పైననే నేటికీ జీవనాన్ని సాగిస్తున్న బీసీ కుల వృత్తులను కాపాడుటకై,బీసీ లకు జీవనోపాధి యధావిధిగా కల్పించుటకు గాను,బీసీ కులాలకు కుల వృత్తుల సంక్షేమం కొరకు ఆర్థిక కార్పొరేషన్ లను ఏర్పాటు చేయాలని,ఆర్థిక కార్పొరేషన్ లకు అధిక మొత్తం లో నిధులు కేటాయించుట కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేయగలరని బీసీ కమీషన్ చైర్మన్ ని మరియు సభ్యులను కోరుచున్నాను.బీసీ జనాభా ప్రాతిపదికపై రాజకీయంగా,విద్య పరంగా,ఉపాధి పరంగా, రిజర్వేషన్లను



కల్పించాలని, బీసీ బాలుర,బాలికల సంక్షేమ హాస్టళ్లలో పూర్తి స్థాయి వసతులతో సౌకర్యాలను కల్పించాలని,విద్య పరంగా కూడ అన్ని సౌకర్యాలు కల్పించాలని ,బీసీ కమీషన్ ద్వార రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను.మరొక ముఖ్య విషయం తమ బీసీ కమీషన్ దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా,రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులానికి బదులుగా కాలం నెంబర్ 75,76,77,78,79, కాలాలలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కుల వృత్తులను పేర్కొన్నారు. కులవృత్తుల బదులుగా విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులం ఏర్పాటు చేయగలరని మీ ద్వార ప్రభుత్వాన్ని కోరుచున్నాను.తమ బీసీ కమీషన్ కు వివిధ బీసీ కుల సంఘాలు సమర్పించిన వినతి పత్రాలన్నిటికి పరిష్కారమార్గాలు చూపిస్తారని ఆశిస్తున్నాను.

# తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో అనేక నూతన ఆవిష్కరణలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 27 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థుల నుండి నూతన ఆవిష్కరణల కొరకై ప్రతిష్టాత్మకంగా స్థాపించిన తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో అనేక నూతన ఆవిష్కరణలు చేపట్టడం జరిగింది.2018 నుండి ఇప్పటివరకు ఆవిష్కరించబడిన అనేక ఆవిష్కరణల నుంచి అత్యుత్తమ 101 ప్రదర్శనలు మాత్రమే సంస్థ ప్రతినిధులు ఎన్నుకోవడం జరిగింది.అట్టి రాష్ట్ర వ్యాప్త అత్యుత్తమ 101 ప్రదర్శనలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లంతకుంట లో బయాలజికల్ సైన్స్ టీచర్ ,మహేష్ చంద్ర ఆధ్వర్యంలో 9వ తరగతి చదువుతున్న కుమారి సహస్ర తయారుచేసిన వృద్ధులకు మరియు వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడు సాధనం అను ఆవిష్కరణ ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రేమలత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రమణారెడ్డి, మధుసూదన్ రావు, మంజుల, ప్రదీప్ రెడ్డి ,లత, అనిల్ కుమార్ ,సునీత, పుష్పలత, కవిత, స్వప్న, సంపత్ రావు, సరిత, సత్తయ్య, ఫయాజ్ అహ్మద్ మరియు సుజాత దేవి తదితరులు వీరిని అభినందించడం జరిగింది.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లపై ఆరోపణలు నిరాధారాలు



ఏటూరునాగారం (ములుగు) నవంబర్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: సుప్రీం కోర్టు మంగళవారం సుప్రీం కోర్టు భారత ఎన్నికల ప్రక్రియలో మళ్ళీ పేపర్ బ్యాలెట్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల పనితీరుపై పిటిషనర్ డాక్టర్ కౌల్ చేసిన వాదనల్లో ఎటువంటి వాస్తవాలు లేవని న్యాయస్థానం పేర్కొంది.న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పీ.బీ. వరాలేల నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. తీర్పులో, "పోలిటికల్ పార్టీలు ఈవిఎంలపై విజయం సాధించినప్పుడు ఎలాంటి అభ్యంతరాలు లేవని, ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ ఇవిఎంలు తారుమారైనట్లు ఆరోపణలు వస్తాయన్నారు. చంద్రబాబు నాయుడు ఓడినప్పుడు ఈవిఎంలు తారుమారయ్యాయని అన్నారు. ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి ఓడినప్పుడు, అదే ఆరోపణలు చేస్తున్నారని ధర్మాసనం స్పష్టం చేసింది.అయితే, రాజకీయ పార్టీలు ఈవిఎంలపై ఎటువంటి అభ్యంతరాలు లేనప్పుడు, పిటిషనర్‌కు మాత్రమే సమస్య ఉందని న్యాయమూర్తి విక్రమ్ నాథ్ వ్యాఖ్యానించారు.సుప్రీం కోర్టు తుది నిర్ణయంగా పేపర్ బ్యాలెట్ వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టాలని చేసిన అభ్యర్థనను తిరస్కరించింది.

# ప్రతిభ జూనియర్ కాలేజీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

రామగుండం నవంబర్ 27. (నిజం చెపుతాం) ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, ఉత్తర్వుల ప్రకారం ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో.. ప్రతిభ జూనియర్ కళాశాల మంచిర్యాల్ లోని విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ... ప్రస్తుత జీవనవిధానంలో సెల్ ఫోన్ వినియోగం చాలా పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్,పాన్ కార్ట్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. సోషల్ మీడియా లో కూడా జిమెయిల్,ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుంటన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏపీకే ఫైల్స్,డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్,సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు (డ్రగ్స్) వంటి తదితర అంశాల పై యువత,విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు.యువత ఇంటర్నెట్ ను మంచికి ఉపయోగించుకోవాలి, ఇంకా పరిమితికి మించి వాడకూడదని,సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు.ముఖ్యంగా నేను విద్యార్థి మరియు విద్యార్థినులకు సూచించేదేమిటంటే మీ సెల్ లోని ప్రొఫైల్ లో ఫోటోస్,డిపి లు ఇంకా మీ వ్యక్తిగత సమాచారం ఎవరికి చెప్పద్దు. పొరపాటున ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కి, కాల్ చేయాలని లేదా గూగుల్ లోకి వెళ్ళి , డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. జి ఓ వి. ఇన్ పోర్టల్ ద్వారా కూడా పిర్యాదు చేయవచ్చని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది,




సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఆట్టేము శంకర్, వెంకటేష్ ,కుమార్, మహిళా కానిస్టేబుల్ మౌనిక,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాకు జీతాలు ఇవ్వండి...

## - జీతాలు రాక ఇబ్బందుల్లో 1962 సంచార పశు వైద్య వాహన సిబ్బంది.

## వేతనాలు విడుదల చేయాలని వేడుకోలు..

ఏటూరునాగారం (ములుగు) నవంబర్27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యులు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. సంచార పశు వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ,సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేకబడ్జెట్కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.పారవేట్ ధనుంజయ్ మాట్లాడుతూ సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు. వీరితోపాటు కెప్టెన్ రవితేజ, హెల్పర్ శ్యామ్ లు పాల్గొన్నారు



# గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న ప్రజాభవన్ ముట్టడి జయప్రదం చేయండి...

## - జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య.

## - జిఎంపిఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ జి శ్రీనివాస్ కు వినతి.

తొర్రూరు నవంబర్27 (నిజం చెప్పుతాం) గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమాన్ని గొర్ల పెంపకం దారులు, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జి శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న తహసిల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలకు నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమలు ఆధార పడాల్సి వస్తుందని.. దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని... కుక్కల బెడదతో గొల్ల కురుమలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుక్కలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, పెద్దబోయిన శ్రీను, కావటి అరవింద్, బి మురళి, తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ చెత్త ట్రాలీకి మంటలు



రామగుండం నవంబర్ 27. (నిజం చెపుతాం). పెద్దపల్లి జిల్లా: రామగుండం పరిధిలోని, 39 వ డివిజన్ అలేఖ్య థియేటర్, ప్రగతి నగర్ రహదారి వద్ద, మునిసిపాలిటీకి చెందిన, ఆటో చెత్తను డంపు చేసి వెళుతున్న సమయంలో.. ట్రాలీ ప్రమాదవశాత్తు బుధవారంనడు, మంటలు అంటుకున్నాయి. వెనక మంటలు రావడంతో డ్రైవర్ ఆటో ట్రాలీ ఆపి పరుగులు తీశాడు. అప్పటికే ట్రాలీ, దగ్ధమైంది.ఆటోలో షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని,డ్రైవర్ పేర్కొన్నాడు. స్థానికులు వెంటనే గోదావరిఖని ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో.. ఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకొని,మంటలు ఆర్పి వేశారు. దీనిపై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

# గిరిజనుల సమస్యలను పట్టించుకోని డిడి. సైదా నాయక్...

**- తప్పించుకుని తిరుగుతున్న సైదా నాయక్.**

**- హాస్టల్ వర్కర్ ను తన డ్రైవర్ గా వాడుకుంటున్న సైదా నాయక్.**

**- ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న సైదా నాయక్**

**- అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డిడి సైదా నాయక్.**

**- బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టని సైదా నాయక్.**

**బిఅవస్థలు పడుతున్న హాస్టల్ విద్యార్థినిలు.**

**- సైదా నాయక్ పై సమగ్ర విచారణ జరిపించి సైదా నాయక్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్.**

**- తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంబాడి హక్కుల పోరాట సమితి.**

**- బోడ రమేష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు.మహబూబాబాద్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ సైదా నాయక్. జిల్లా కార్యాలయానికి రాకుండా జిల్లాలో ఉన్నటువంటి గిరిజన ప్రజల సమస్యలను పట్టించుకోకుండా గత నాలుగు నెలల నుండి తప్పించుకుని తిరుగుతున్నాడనీ తేజావత్ వాసు నాయక్, బోడ రమేష్ నాయక్ లు తీవ్రంగా విమర్శించారు. విద్యార్థుల సమస్యల పట్ల గాని ఉపాధ్యాయుల సమస్యల పట్ల గాని ఉపాధ్యాయుల సంబంధించిన కౌన్సిలింగ్ ల విషయంలో గాని వార్డెన్ ల విషయంలో గాని విద్యార్థి విద్యార్థినుల విషయంలో గాని గిరిజన సంక్షేమ శాఖ ద్వారా వచ్చినటువంటి లోన్ల పర్యవేక్షణ చేయడంలో గాని విద్యార్థుల స్కాలర్షిప్ విషయంలోగాని పూర్తిగా విఫలమైనారనీ వారు అన్నారు. ఫారెస్ట్ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా పాస్ బుక్కుల విషయంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోకుండా వారి వద్ద నుండి లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని అవినీతి పరులైన ఉద్యోగులకే వత్తాసు పలుకుతున్నాడు. ఏ గిరిజన రైతు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పాసుబుక్కుల విషయంలో డబ్బులు ఇవ్వని వారి పేర్లను పేర్లను దృష్టిలో పెట్టి వారికి పట్టా పాస్ బుక్ ను రాకుండా తీవ్ర నష్టాన్ని గురిచేశాడు. వసతి గృహాల వార్డెన్ ల విషయంలో ఒక్కొక్కరికి 2 3 హాస్టల్ లు బాధ్యతలు ఇస్తున్నాడు వారి వద్ద నుండి లక్ష నుండి రెండు లక్షల రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్నాడు . డైట్ బిల్లుల విషయంలో 20 శాతం కమిషన్లు తీసుకుంటున్నాడు. హాస్టల్లో పనిచేసే వర్కర్ ను అవసరాల కొరకు తన కార్ డ్రైవర్ వాడుకుంటూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడు. ఇటువంటి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న డిడి సైదా నాయక్ పై సమగ్ర విచారణ జరిపించి తక్షణమే అతనిని సస్పెండ్ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శరత్ నాయక్ ని కోరుచున్నాము. లేనియెడల దశలవారీగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ వారం రోజుల లోపల సైదా నాయక్ ను సస్పెండ్ చేయకపోతే వేల మందితోని జిల్లా డిడి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ధరావత్ హాతిరం నాయక్, బాధితులు గుగులోతు రిషి నాయక్, లాకావత్ సోమ్లా నాయక్, మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల అలాయి బలయి కార్యక్రమం విజయవంతం



## - వికలాంగులకు 6000 పెన్షన్ తో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

తొర్రూర్ నవంబరు 27 ( నిజం చెప్పుతాం)మలక్ పేట్ హైదరాబాదులోని వికలాంగుల కార్పొరేషన్ ఆఫీసులో జరిగిన వికలాంగుల అలాయి బలాయి కార్యక్రమంలో ముత్తినేని వీరయ్యని కలవడం జరిగింది కావున వీరయ్య తో వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని వీరయ్య తో కోరనైన ది వికలాంగుల యొక్క డిమాండ్స్ వికలాంగులకు ఉచిత ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలి ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి వికలాంగులకు బ్యాక్ లాగ్ పోస్టులను నియమించాలి వికలాంగులకు అతి త్వరలో 6000 పెన్షన్ రూపాయలను పంపిణీ చేయాలి మరొక్క వికలాంగులకు సదరం సర్టిఫికెట్ లేని వారికి ప్రతినెల క్యాంపులు నిర్వహించాలి అని ఈ కార్యక్రమంలో పెద్ద వంగర మండలం వికలాంగుల విభాగం సోషల్ మీడియా జలగం ప్రభాకర్ మరియు కార్యదర్శి ఈదురు సత్యనారాయణ పాల్గొనడం జరిగింది.

# అధికారుల అవగాహన లోపంతో షావెల్ దగ్ధం, కార్మికులను బాధ్యులుగా చేయరాదు-సిఐటియు

రామగుండం నవంబర్ 27 .(నిజం చెపుతాం) తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు సింగరేణిలో తరచూ.. జరుగుతున్న ఓపెన్ కాస్ట్ అగ్ని ప్రమాదాలలో భాగంగా, మంగళవారం సెకండ్ షిఫ్ట్ లో రామగుండం ఏరియాలో ఆర్జీ-వన్ ఓసిపి 5 నందు, సర్ఫేస్ ఫీడర్ వద్ద, యార్డ్ టు లో సింధూ షావెల్ అగ్ని ప్రమాదానికి గురై మిషనరీ 70 శాతం కాలిపోయింది. కొద్దిపాటి సమయంలో షావెల్ ఆపరేటర్ కు ప్రాణాపాయం తప్పింది,ఇట్టి మిషనరీ చాలా పాతదైపోవడం వల్ల సర్వే ఆఫ్ చేయవలసిన మిషనరీని అధికారులు పూర్తి మెయింటెనెన్స్ చేయకుండా..కార్మికులతో బలవంతంగా విధులు నిర్వహిస్తూ,దీర్ఘకాలిక సమస్యల ఉన్నటువంటి ఆయిల్ లీకేజీలను, సిపేజ్ లను అరికట్టకుండా, మిషనరీ ఆర్ పి ఎం తగ్గించడానికి కూడా వీలు లేకుండా.. ఉన్నా మిషనరీకి ఆటో ఫైర్ సప్రెషన్ సిస్టం ఏ ఎఫ్ ఎస్ ఎస్ 180 డిగ్రీస్ వేడి, తగిలినప్పుడు ఆటోమెటిక్ గా..ఫైర్ కంట్రోల్ చేయాల్సిన పరికరాలు పనిచేయకుండా ఉన్నను కూడా మిషనరీని ఓకే లిస్ట్ లో పెట్టి బలవంతంగా పనిచేయించడాన్ని వ్యతిరేకిస్తూ... పలుసార్లు మిషనరీ నడుపుతున్న ఆపరేటర్లు సమస్యలు చెబుతున్నా కూడా పట్టించుకోకుండా, అధికారులు ప్రమాదం ఏమీ లేదు అని సమస్యను దాటవేస్తూ,ఆయిల్ లీకేజ్ ని అరికట్టకుండా, అధికారుల నిర్లక్ష్యం వల్ల సేఫ్టీని మరచి,ప్రొడక్షన్ కు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ,బలవంతంగా ఎక్విప్మెంట్ ను నడిపించడం వల్ల ఇట్టి ప్రమాదం జరిగిందని, ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషించే ఆపరేటర్లు సింగరేణి సంస్థ మగడకు కార్మికులందరూ సహకరించడానికి సిద్ధంగా ఉన్న,సరైన మెయింటెనెన్స్ లేని మిషనరీ నడిపించడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని,సరైన మెయింటెనెన్స్ ఉన్న మిషనరీ తో ఉత్పత్తి ఉత్పాదకతలో దృష్టి సారించాలని,ఇట్టి ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కార్మికులు సంవత్సరాల తరబడి, నిరంతరం సమస్యలు చెబుతూ ఉన్నా కూడా.. మెయింటెనెన్స్ కు సమయం ఇవ్వకుండా ప్రొడక్షన్ పేరుతో నిర్లక్ష్యం చేయడం వల్ల జరిగిన ప్రమాదాన్ని ఎన్ సి డబ్ల్యూ ఏ కార్మికులపై నెట్టివేయకుండా ఇప్పటికైనా అధికారుల ధోరణి మార్చుకోవాలని,ఈ ప్రమాదానికి కార్మికులను బాధ్యులుగా చిత్రీకరించరాదని,అట్టి ప్రయత్నం చేస్తే కార్మికుల మనోభావాలను దెబ్బతీసినట్టేనని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.




# ఘనంగా నూతన ఆదిత్య హోమ్ ఫర్నిచర్ షాప్ ప్రారంబోత్సవం

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 27(నిజం న్యూస్ ) నర్సంపేట పట్టణం లో మల్లంపెల్లి రోడ్, కమలాపురం క్రాస్ రోడ్ సమీపంలో నర్సంపేట పరిసర ప్రాంత ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా అదు నూతన టెక్నాలజీ ఉపయోగించి బుధవారం ఆదిత్య హోమ్ ఫర్నిచర్ షాప్ ను ఘనంగా ప్రారంబొత్సవం జరిపామని షాప్ ప్రోప్రైటర్ తిరుమలచారి ఒక ప్రకటనలో తెలిపారు.నర్సంపేట సుదూర ప్రాంత ప్రజలు సరసమైనా ధరలలో అదునూతన టెక్నాలజీ తో లభ్యమవుతాయని వారు తెలిపారు. అంతేకాకుండా సోపాసెట్ మల్టీపుల్ పర్పస్ గ ఉపయోగపడేటట్లు కస్టమర్ కి ఏ మోడల్ లో కావాలంటే ఆ మోడల్ లో తయారు చేస్తామని వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవం లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.



## వేములవాడ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం

వేములవాడ నవంబర్ 27 (నిజం చెపుతాం) ఇందు మూలముగా తెలియ చేయునది ఏమనగా! వేములవాడ స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో %డ% పట్టు- బడిన (వివిధ నేరములలో) వాహనములను అధికారిక ఉత్తర్వులు ప్రకారము వేలము వేయుటకు నిర్ణయించ బడినది. నిబందనలకు లోబడి అట్టి వాహణములను ఉన్నది ఉన్నట్టుగా నిర్వహించబడే భహిరంగ వేలములు ఔత్సాహికులు పాల్గొన వలసిందిగా - తెలియజేయనైనది. 29-11-2024 రోజున భహింరంగ వేలము. జరుగు స్థలము స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో పాత కూరగాయల మార్కెట్ దగ్గర, వేములవాడ.

## బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్ట్ ను ఖండించిన కంచర్ల రవి గౌడ్



రాజన్న సిరిసిల్ల నవంబర్ 27 (నిజం చె పుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రం లోని గురుకులల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నయని నలభై మంది విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని. ఈ రోజు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలో ధర్నా మరియు దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం చేస్తామని సిద్ధం అవుతుండగా మమ్మలిని పోలీసు లు ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్ట్ అయినా వారిలో కంచర్ల రవి గౌడ్ తో పాటు మట్టి శ్రీనివాస్, ముద్దం అనిల్, దేవరాజ్ వున్నారు.

## భుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను.. ప్రజలకువివరించాలి...

### - బిఆర్ఎస్ పార్టీ.. మండల కన్వీనర్.. దొడ్డి తాతరావు





చర్ల నవంబర్ 27 (నిజం న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అన్నారు బుధవారం గొమ్ముగూడెం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దినసరపు భాస్కర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేయాలని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్. పార్టీ సీనియర్ నాయకులు. ఎస్. డి అజీజ్.పంజా రాజు సంత పూరి సతీష్, తడికల బుల్లేబ్బాయి అంబోజీ సతీష్, మందాళ వెంకటరెడ్డి, సింగా శ్రీనివాసరావు, సంతపూరి సత్యనారాయణ, వీరగాని హరీష్, చిమిడి వినోద్, పూజారి అశోక్, పగిళ్ల వెంకటేశ్వర్లు, కొప్పుల గణపతి, బొల్లె బాబురావు, కొప్పుల వినోద్, నర్రా ప్రశాంత్, రాందాస్ సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ంతమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - డిఎస్పీ సతీష్ కుమార్

### - పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు మెగా వైద్య శిబిరం ఏర్పాటు



భద్రాచలం నవంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: పాల్వంచజిల్లాఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ర్పాటుచేయడం,జరిగింది. ఈసిజీ,గైనకాలజీ,బీపి,షుగర్,దంత సమస్యలు,కళ్ళపరీక్షలు,ఆర్థోపెడిక్,యురాలాజీ,ఫిజియోతెరపి,గుండె సంభంధిత పరీక్షలు మరియు రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు,ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని,అందుమూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా అంటారు తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. ఇటీవల జిల్లాలో కొంతమంది పోలీస్ అధికారులు సిబ్బంది అనారోగ్యాలతో బాధపడుతున్నారని దృష్టికి వచ్చి సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీశాలువాలు,మెమొంటోలతోఘనంగాసత్కరించారు. మొత్తం120 మంది సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ వినయ్ కుమార్,ఎస్సైలు సుమన్,సురేష్, రాజశేఖర్,రాజేష్,యాయతి రాజు,జీవన్ రాజు,అశ్వారావుపేట సీఐ కరుణాకర్,వైద్య నిపుణులు ముక్కంటేశ్వర రావు, యుగంధర్ రెడ్డి,కోరా మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహరహిత భద్రాద్రి కై ప్రతిజ్ఞ పూనుదాం

### - జిల్లా పాలనాధికారి జితేష్. వి.పాటిల్

భద్రాచలం నవంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: పాల్వంచ బాల్యవివాహాలను నిర్మూలించాలంటే సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని అందుకు అందరం కలిసి బాల్యవివాహాలను చేయము ప్రోత్సహించము అని ప్రతిజ్ఞ కోణాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాల్వంచ నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బుధవారందేశవ్యాప్తంగా బాల్య వివాహల నిర్మూలనకై అన్ని జిల్లాల్లో ఒకేసారి ప్రతిజ్ఞ చేస్తున్నారని ఇది బాలల యొక్క భవిష్యత్తుకు ఎంతో కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారుబాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని సూర్యపేటకై నిరంతరం శ్రమించాలని కోరారు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంది అని ఆ ధర్మాన్ని కాపాడే సమయంలో ప్రభుత్వం అక్కడ ఉంటుందని బాల్య వ్యవహారాల నిర్మూలనలో కూడా పూర్తిస్థాయి బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారుబాలలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అందిస్తామని తెలిపారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని పారాలిగల్ వాలంటీర్ల ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు చిన్నపిల్లలకు మ్యారేజ్ చేస్తే పెళ్లి చేసిన వారికి పురోహితుడికి వచ్చిన బందు గణాల పై కేసు నమోదు అయితే రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయలు వరకు విధించవచ్చునని తెలిపారు. బాలలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అందిస్తామని తెలిపారు. మనకు గర్ల్ చైల్డ్ బంగారం తో సమానము అని అన్నారు వారిని బంగారంలా చూసుకోవాలని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్ మరియు సాదిక్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహం అనేది చట్టరీత్యా నేరము దీనికి పాల్పడిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది అని తెలిపారు. అలాగే బాల్యవివాహాల వలన కలిగే నష్టాల గురించి బాలికలే కాకుండా బాలురకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. మరో అతిథి జిల్లా సంక్షేమ అధికారి లెనినా మాట్లాడుతూ సంక్షేమ శాఖ ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాల బాలికల శ్రేయస్సుకై అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు క్షేత్రస్థాయిలో బాల్య వివాహ నిరోధక అధికారులు నిరంతరం పనిచేస్తూ ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే వెళ్లి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ బాలలను వారి యొక్క విద్య కొనసాగేలా చూస్తున్నట్లు తెలిపారు. జి సి డి ఓ అన్నామణి మాట్లాడుతూ పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని బాలికలు అందరూ చదువులలో మరియు ఆటలలో రాణించాలని నేటి బాలలే రేపటి పౌరులని మీ మేధస్సు దేశానికి ఎంతో అవసరం అని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరి కుమారి మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ద్వారా బాలలకు అన్ని రకాల సేవలను అందిస్తున్నామని ఎవరైనా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. బాల్య వివాహాలు లేని భద్రాద్రి కొత్తగూడెం కై ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకొని ప్రజల భాగస్వామ్యంతో త్వరలోనే ఆ అక్కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత రెండున్నర సంవత్సరాలుగా బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్రస్థాయిలో నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ తల్లిదండ్రులకు బాల




బాలికలకు ప్రజలకు బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలను వివరిస్తూ వారి పిల్లలు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఒక బాలి వివాహ నిరోధక అధికారిని ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది అని కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూర్ణాదేవి కారు బాల్య వివాహ ముక్త్ భారత్ అనే క్యాంపెయిన్ను ప్రారంభించినట్లు తెలిపారు అందులో భాగస్వాములు అవ్వడం ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు అనంతరం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రతిజ్ఞ జరిగే సమయంలోనే బాల బాలికలు అందరి చేత కలెక్టర్ బాల్య వివాహ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ రాజేష్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు సాదిక్ పాషా, అంబేద్కర్,జిల్లా సంక్షేమ అధికారిని లెనిన్, జి సి డి ఓ అన్నామని, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, డి సి పి ఓ హరి కుమారి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని తులసి, సీనియర్ అడ్వకేట్ మెండు రాజమల్లు, ఏఐడీ కుటుంబరావు, శేఖర్, మోహన్, జ్యోతి, 1098 టీం, సఖి వన్ స్టాప్ సెంటర్ టీం, డిస్టిక్ హబ్ టీం, అంగన్వాడీలు మరియు ఆశా వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ శబరిమలకు తరలి వస్తున్న అయ్యప్ప దీక్ష స్వాములు



- భద్రాద్రి హరిహరసుతుని కి ఇరుముళ్ళు సమర్పించేందుకు తెలంగాణ నాలుగు వైపుల నుండి తరలి ప్రాంతాల దీక్ష స్వాములు. భద్రాచలం నవంబర్ 27 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప. మన భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో సుమారు తెల్లవారుజామున 4:00 గంటల నుండే పూజా కార్యక్రమాలు మొదలు. మండల దీక్షల ముగింపు నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన అయ్యప్ప స్వామి దీక్ష స్వాములతో తెలంగాణా శబరిమల మన భద్రాద్రి హరిహర క్షేత్రంకు వచ్చి పదునెట్టాంబడి అధిరోహించి ఇరుముళ్ళు సమర్పిస్తున్న దీక్ష స్వాముల నేతికాయల నెయ్యితో ఆలయ నంబూద్రి శ్రీ అరుణ్ రామచంద్రన్ నేతృత్వంలో నెయ్యాభిషేక ప్రియునికి ప్రత్యేక అభిషేకం నిర్విహించిన అనంతరం ప్రత్యేక అలంకరణ తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినారు. మన భద్రాద్రి హరిహర క్షేత్ర" శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, నవగ్రహ మండపం తరపున శ్రీ శివన్ గురు స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్న నిత్యబుధవార అన్నప్రసాద వితరణ లో భాగంగా నేడు భద్రాచలం వాస్తవ్యులు రేపాక స్వర్ణ కుమారి,మరియు వారి కుమారుడు,అమర్ కుమార్శ్వేత దంపతులు,చి:స్వర్ణిక, మరియు భద్రాచలం వాస్తవ్యులు వ్యాపారవేత్తలు గొండెల శ్రీనివాసరావు,మాణిక్యకుమారి దంపతులు,ముత్తంశెట్టి మధుసుదనరావు,నాగమహాలక్ష్మి దంపతులు,నీలి దేవ ప్రసాదు, మాధవి దంపతుల, సహకారంతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా దాతల ఆధ్వర్యంలో అన్ననైవేద్య కార్యక్రమం నిర్వహించినారు. ప్రాంగణంలో అయ్యప్ప మాల, శివమాల,రామ మాల స్వీకరించిన సుమారు 1000 మందికి ప్రత్యేకంగా, వివిధ ప్రదేశాల్లో ఉన్న సుమారు 25 మందికి పాకెట్స్ రూపంలో, ప్రాంగణం లో సుమారు 1000 మందికి భక్తుల, యాత్రికులకు అన్న ప్రసాదాన్ని అందించడం జరిగినది. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు. భద్రాచలం వాస్తవ్యులు హెరిటేజ్ ఫుడ్స్ డిస్ట్రిబ్యూటర్ భీమాశెట్టి హేమంత్, ఆలయనికి ఒక ఫ్రిడ్జ్ ( చెస్ట్ ఫ్రీజర్) అందించారు. నేటి అన్నవితరణ కార్యక్రమానికి సహకరించిన వారికి మరియు ఫ్రిడ్జ్ అందించిన వారికి ఆలయకమిటీ వారు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించి దేవుని పట్ల వారికి వారి కుటుంభ సభ్యులు భక్తి ప్రపత్తులతో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆ అయ్యప్ప స్వామి వారి, ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా అందాలని కోరుకున్నారు.

## భద్రాచలం మండలం పునరుద్ధరణ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి,ఎనుమల రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్క కి ధన్యవాదములు

భద్రాచలం నవంబర్ 27 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బుధవారంఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంనందు,శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు సూచన మేరకు భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడంజరిగినది. నాయకులు మాట్లాడుతూ. గత ప్రభుత్వం భద్రాచల%శీ%మండలాన్ని రద్దుచేస్తూ అట్లానే భద్రాచల పట్టణాన్ని మూడు గ్రామ పంచాయతీలుగా విభజించి అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిపినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న ఈ దేవాలయాన్ని అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నటువంటి ఈ తరుణంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పంచాయతీరాజ్ శాకా మంత్రివర్యులు సీతక్క దగ్గరకు వెళ్లి భద్రాచలాన్ని ఒకే పంచాయతీగా ఉంచాలని అట్లనే మండలం మరల పునరుద్ధరణ చేయాలని కోరిన వెంటనే మంత్రి స్పందించి ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులైన రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వారు సానుకూలంగా స్పందించి భద్రాచలాన్ని మండలముగాను అట్లనే మూడు పంచాయతీలుగా విభజించినటువంటి భద్రాచలాన్ని ఒకే పంచాయతీగా ఉంచేలాగున జీవో నెంబర్ 67 నుండి విడుదల చేసినందుకు గాను భద్రాచలం పట్టణ ప్రజలు ముఖ్యమంత్రి కి మరియు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్కకి అట్లనే దీనికి కృషి చేసినటువంటి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నాయకులు మండల నాయకులు రత్నం రామా కాంత్ బంభోతల రాజీవ్ అరికెల తిరుపతిరావు చింతాడి చిట్టిబాబు భీమవరం వెంకటరెడ్డి లకావత్ వెంకటేశ్వర్లు నర్రా రాము, పెద్దినేని శ్రీనివాస్ చేగోండి శ్రీనివాస్ చింతాడి రామకృష్ణ మామిడి పుల్లారావు నాగేందర్ తదితరులు




పాల్గొనడం జరిగినది.

## కొత్తగూడెం ఎయిర్‌పోర్టు.ఈ గ్రామాల మధ్యే, వడివడిగా అడుగులు..!

భద్రాచలం నవంబర్ 27( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం విషయంలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటికే వరంగల్ ఎయిర్‌పోర్టుకు నిధులు మంజూరు చేయగా. రెండో ప్రాధాన్యంగా కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై దృష్టిపెట్టారు. ఈ మేరకు భూసేకరణ, సాధ్యాసాధ్యాలపై అధికారులు కసరత్తు మ్మొదలుపెట్టారు. ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే ప్రజలకు కనెక్టివిటీ మెరుగు కానుంది. తెలంగాణలో కొత్తగా 4 ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఒక్కటే ఉండగా. వరంగల్,మామూనూరులో, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే వరంగల్ మామూనూర్ విమానాశ్రయ పునరుద్ధరణకు నిధులు మంజూరు చేశారు. తాజాగా. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. జిల్లాలో సుమారు 950 ఎకరాలను గుర్తించగా. విమానాశ్రయానికి సంబంధించి ముందస్తు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏ.ఏ.ఐ)ని ఇటీవల కోరింది. లోకేషన్, 10 సంవత్సరాల వాతావరణ డేటా వంటి అన్ని వివరాలను అధ్యయనం కోసం కేంద్రానికి నివేదిక సమర్పించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కాగా, రాష్ట్రంలో 4 విమానాశ్రయాలను ప్రతిపాదించగా. కొత్తగూడెం ఎయిర్‌పోర్టును గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంగా పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది. కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలం గుడిపాడు-బంగర్లజాల గ్రామాల మధ్య ఎయిర్‌పోర్టును గత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఆ స్థలం సరిపోవడం లేదని ఏఏఐ అధికారులు వెల్లడించారు. దీంతో జిల్లా యంత్రాంగం




కొత్తగూడెం మండలం రామవరం, సుజాతనగర్, చుంచుపల్లి గ్రామాల్లో భూమిని గుర్తించింది. ఈ గ్రామాల మధ్యే ఇప్పుడు కొత్త ఎయిర్‌పోర్టును నిర్మించనున్నారు. కానీ ప్రతిపాదిత స్థలంలో పాక్షికంగా అటవీ భూమి ఉంది. దీనికి పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ నుండి క్లియరెన్స్ రావాల్సిన అవసరం ఉంది. ఆయా అనుమతి రాగానే స్వాధీనం ప్రక్రియ ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరానికి 270 కి.మీ దూరంలో కొత్తగూడెం ఉంటుంది. దీంతో ఇక్కడ విమానాశ్రయం కచ్చితంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దాంతో పాటుగా జిల్లాలో సింగరేణి కార్యాలయాలు, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయి. కాబట్టి మెరుగైన కనెక్టివిటీ ఉంటుంది. భద్రాచలం రామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించే యాత్రికులకు కూడా ఈ ఎయిర్‌పోర్టు ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ ఎయిర్‌పోర్టు విషయమై.. సీఎం రేవంత్ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఇప్పటికే మాట్లాడారని అధికార వర్గాలు చెబుతున్నాయి. సాధ్యాసాధ్యాల అధ్యయనం పూర్తి చేసి త్వరలోనే విమానాశ్రయ ప్రాజెక్టును చేపట్టడానికి కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన మాగంటి గోపీనాథ్



జూబ్లీహిల్స్ నవంబర్ 27 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ శ్రీ నగరకాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు కృషి చేశారు భక్తులకు ఉచిత భోజనం అందించే అన్నదానం కార్యక్రమానికి ప్రజాప్రతినిధుల నుంచి మంచి స్పందన లభించింది అయ్యప్ప ఆశీస్సులు పొందేందుకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది ఆత్మీయ భావంతో భక్తి భావంతో ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడంలో మాగంటి గోపీనాథ్ కృషిని సమాజం ప్రశంసించింది ఇది సద్భావన భక్తి యొక్క సంకేతంగా భావించింది ఈ కార్యక్రమం ఆలయ అధికారుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి కూడా సహాయపడింది.

# దేశంలోనే రికార్డ్ స్థాయిలో వరి ధాన్యం దిగుబడి



శేరిలింగంపల్లి, నవంబర్ 27 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల ఎకరాలలో వరి సాగు... 1.53 కోట్ల టన్నులు వరి ధాన్యం దిగుబడి. 21.70 లక్షల టన్నులకు పైగా కొనుగోళ్లు చేసిన ప్రభుత్వం 16 లక్షల టన్నుల దొడ్డు రకం. 5.67 లక్షల టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు ఇప్పటి వరకు 5000 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు! 2,700 కోట్లు రైతులకు నగదు చెల్లింపు. గత వానాకాలం కంటే 2.447 ఎక్కువ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జనవరి 10 వరకు కొనసాగానున్న ధాన్యం కొనుగోళ్లు. పేదలకు త్వరలో తెల్ల రేషన్ కార్డులు, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి చేస్తుంది అని అనిల్ కుమార్ యాదవ్ చెప్పుకొచ్చారు.

# మోషన్ ఎమర్జెన్సీ టీం కి సన్మానం చేసిన బీ ఆర్ ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, నవంబర్ 27 ( నిజం చెపుతాం ) : - ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీదుబండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ పాపి రెడ్డి కాలనీ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ పరిశుభ్రం చేసిన ( ఏం ఈ టీ ) మోషన్ ఎమర్జెన్సీ టీం వాళ్లకు సన్మానం చేసి. మన చుట్టుపక్క పరిసరాలు చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని ఎటువంటి ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండాలంటే చెత్త వెయ్యకుండా ప్రతి ఒక్క పౌరుడు అడుగు ముందుకే వేయాలి అప్పుడే భారతదేశం ముందుకు సాగుతుంది అని చెప్పుకొచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ మరియు పాపి రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డిస్ట్ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ మీట్ కి సెలెక్ట్ అయిన ఆదిత్య మౌర్య...





శేరిలింగంపల్లి, నవంబర్ 27 ( నిజం చెపుతాం ) : -శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో శ్రీ వశిష్ట కళాశాలలో ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుతున్న మహంకాళి ఆదిత్య మౌర్య 22వ లాలాగూడ రైల్వే మిక్స్‌డ్ స్కూల్ లో 23 మరియు24 న జరిగిన డిస్ట్ మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ మీట్ కి సెలెక్ట్ అయ్యాడు, వచ్చే నెల 8 నుండి 15 తేదీన నోయిడాలో జరగబోయే లో జార్జ్ స్కూల్ అఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకి ఎంపిక అయ్యాడు. అందుకు ఆదిత్య మౌర్య తల్లిదండ్రులు మరియు తన కోచ్ హరీష్, కార్తీక్ లు మరియు కాలేజీ యాజమాన్యం,కాలేజీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు









మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 27 (నిజం చెబుతాం) ఉప్పల్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్ శిరీష సోమశేఖర్ రెడ్డి ప్రభుదాస్ పన్నాల దేవేందర్ రెడ్డి బన్నాల గీతా ప్రవీణ్ మల్కాజ్గిరి నియోజకవర్గం పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి శేఖర్ జెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో నాచారం ప్రధాన రహదారిపై మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే మాటతో పూలు బొకేలు, శాలువాలు కాకుండా పుస్తకాలు తీసుకురావాలని తెలియజేయడంతో చాలా వరకు అభిమానులు పుస్తకాలు తదితర సామాగ్రిలు అందజేయడం జరిగింది.

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 27 (నిజం చెబుతాం)ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ ర్యాలీగా డివిజన్ నాయకులతో కలిసి బయలుదేరిన బన్నాలఉప్పల్ శాసనసభ్యులు జనహృదయనేత పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బండారి లక్ష్మారెడ్డి జన్మదినానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ నాయకులతో మరియు భారీ కేక్ తో పెద్ద ఎత్తున బయలుదేరి ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువా గజమాలతో సత్కరించి భారీ కేక్ కట్ చేయించి డివిజన్ నాయకులుతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపినమాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 27 (నిజం చెబుతాం) ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి జన్మదినం సందర్భముగా బుధవారం రామాంతపూర్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు , నాయకురాలు ,ఉద్యమకారులు ,తదితరులు పాల్గొన్నారు,

# ఈదులకుంట చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్





శేరిలింగంపల్లి, నవంబర్ 27 ( నిజం చెపుతాం ) : - ఆక్రమణకు గురవుతున్న శేరిలింగంపల్లి మండలం ఖానా మెట్ లో గల ఈదులకుంట చెరువును బుధవారం హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ రెవెన్యూ, హైడ్రా అధికారులతో కలిసి మరోసారి పరిశీలించారు. గత కొంతకాలంగా పత్రికల్లో వచ్చిన కథనాలు, సీపీఎం నాయకుల ఫిర్యాదు నేపథ్యంలో శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ డివిజన్ ఖానా మెట్ లో గలఈదులకుంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖానామెట్ సర్వే నెంబర్ 7 లో గల 6 ఎకరాల 5 గుంటల విస్తీర్ణం గల ఈదులకుంటను ఓ రియలేస్టేట్ సంస్థ చెరువును పూడుస్తున్నారని సీపీఎం నాయకులు శోభన్, కృష్ణలు పలుమార్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకువచ్చారు. విలేజ్ మ్యాప్ ను పరిశీలించిన ఆయన అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈదులకుంట చెరువు ఏ మండల పరిధి లోకి వస్తుంది. ఓవర్ ల్యాపింగ్ ఎలా అయింది, సర్వే వివరాలపై ఆరా తీశారు. చెరువులో ఎవరు నిర్మాణం చేపట్టారు. వారికి ఉన్న రికార్డులు ఎంటనేది కూకట్ పల్లి, శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువుల్లో ఎవరు నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. 6.05 ఎకరాల్లో విస్తరించి ఉన్న చెరువును పరిరక్షించాలని సీపీఎం నాయకులుఅవసరం అయితే మరోసారి ఈదులకుంటను పరిశీలిస్తామని, నిర్మాణదారులకు ఉన్న డాక్యుమెంట్లను, గతంలో సర్వే చేసిన రిపోర్ట్ లను కూడా రంగనాథ్ పున పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. చెరువుల పునరుద్ధరణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఈదులకుంట చెరువు ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తామని అన్నారు. శేరిలింగంపల్లి మండలంలోనే అత్యధిక చెరువులు కబ్జాలకు గురైనట్లు గుర్తించామని ప్రతి చెరువును కాపాడేందుకు కృషి చేస్తామని రంగనాథ్ అన్నారు. హైడ్రా కమిషనర్ వెంట హైడ్రా అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరోజిని దేవి కంటి ఆసుపత్రిలో ముగిసిన డాక్టర్ రంగారెడ్డి 41వ కంటిన్యూస్ మెడికల్ ఎడ్యుకేషన్ శిక్షణ తరగతులు....

**- వారం రోజుల పాటు అప్థాల్మాలాజీ లో నిష్ణాతులైన ఫాకల్టీలతో శిక్షణ...**
**- అత్యాధునిక టెక్నాలజీ తో శిక్షణ పొందిన 250 మంది పిజి విద్యార్థులు...**
**- సరోజినిలో శిక్షణ తరగతులు విద్యార్థులు భవిష్యత్తుకు బలమైన పునాది...**
**- ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాకేష్ షై...**



గండిపేట్, నవంబర్ 27 (నిజం చెపుతాం): సరోజిని దేవి ఆసుపత్రికి దేశంలోనే మంచి గుర్తింపు వుందని ఇలాంటి ఆసుపత్రిలో పిజి విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకోవటం వారి భవిషత్తుకు బలమైన పునాది వేస్తుందని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాకేష్ షై అన్నారు. సరోజిని ఆసుపత్రి సూపరింటెండెంట్ మోదిని ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పిజి విద్యార్థులకు అప్థాల్మాలాజీ లో డాక్టర్ రంగారెడ్డి 41వ కంటిన్యూస్ మెడికల్ ఎడ్యుకేషన్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించారు. ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాకేష్ షై మాట్లాడుతూ... సరోజినిలో శిక్షణ పొందటం విద్యార్థుల అదృష్టంగా బావించాలన్నారు. భవిషత్ లో ప్రాక్టీస్ కు ఈ శిక్షణ తరగతులు మార్గదర్శకంగా పని చేస్తాయని తెలిపారు. ఈ తరగతుల ద్వారా అప్థాల్మాలాజీ లో విషయాలను మరింత మెరుగుపరుచుకోవాలని అన్నారు. గాంధీ ఆసుపత్రి హెచ్ ఓ డి రవిశేఖర్ మాట్లాడుతూ శిక్షణ తరగతులు సముద్రం దగ్గరికి వెళ్ళి నీళ్ళు తెచ్చుకోవటం లాంటిదని...మనం చెంబు నీళ్ళా, బిందెడు నీళ్ళా ఇంకా తీసుకువెళ్ళాలనుకుంటే అన్ని నీళ్ళు తీసుకువెళ్ళొచ్చు మన ఒపిక పై ఉంటుందన్నారు. అలానే ఈ తరగతులలో విద్యార్థులు ఎంత నేర్చుకో గలిగితే అంత నేర్చుకునే అవకాశం వుందని దాన్ని సద్వినియోగం చేసుకోవటం మీ కమిట్ మెంట్ పై ఆధారపడి ఉంటుంది అన్నారు. ఆర్ ఎం ఓ సివిల్ సర్జన్ నజాఫీ బేగం, ఆప్థాల్మాలజీ హెచ్ ఓ డి వెంకటరత్నం తదితరులు మాట్లాడారు.

# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం...



హుజూర్ నగర్ నవంబర్ 27 నిజం చెపుతాం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు హుజూర్నగర్ సీఏ చరమంద రాజు ఎస్సై ముత్తయ్య పట్టణ%శీ%లోనీ చైతన్య హై స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. సీఐ చరమంద రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు ఎస్సైముత్తయ్య మాట్లడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. లిసామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో చైతన్య హై స్కూల్ ప్రిన్సిపల్ ప్రతాపరెడ్డి ఏఎస్ఐ రమేష్ , కానిస్టేబుల్ నాగరాజు కానిస్టేబుల్ నరేష్, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య గురులింగం, ఈశ్వర చారి, కృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు